
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్

ఆదివారం 27, ఆగస్టు 2017, పేజీలు 20



నేను ఆత్మహత్య చేసుకుంటున్నా

- ఆర్థిక ఇబ్బందులే కారణం
- గ్రామస్థులకు ఫోన్‌ చేసి గులికల మందు తాగిన వ్యక్తి
- సెల్‌టవర్‌ ఆధారంగా ఫతేపూర్‌ అడవిలో గుర్తింపు
- ఆస్పత్రిలో చికిత్స పొందున్న వైనం

20

మరికల్‌ మండలంలో కలెక్టర్‌ పర్యటన

- బెటర్‌ మైండ్‌ శిక్షణపై విద్యార్థులతో ఆరా
- కలర్‌ బాల్‌ ఆటను పరిశీలన

20

ఏకదంతుడు కొలువయ్యాడు.. ఊరూరా సంబురాలను తెచ్చాడు. శుక్రవారం తొలి పూజలను అందుకున్నాడు.. భారీ ఆకృతులతో ఆకట్టుకుంటున్నాడు. జడ్చర్ల, నారాయణపేటలలో వినూత్నమైన విగ్రహాలను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌, ఇన్‌చార్జి ఎస్పీ కల్మేశ్వర్‌ సింగెనవర్‌లు పూజల్లో పాల్గొన్నారు. పలు చోట్ల అన్నదానం చేశారు. పండుగ సందర్భంగా జిల్లాలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది.

- మహబూబ్‌నగర్‌



జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లో కొలువైన భారీ వినాయకుడు

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా!

కొలువుదీరిన బొజ్జ గణపయ్య

- తొలిరోజు పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- పాలమూరులో 6 రోజులు.. పేటలో 11 రోజులు కొలువనున్న భక్తులు
- వేడుకలకు భారీ బందోబస్తు
- పాతపాలమూరులో నిర్వాహకులతో మాట్లాడిన ఇన్‌చార్జి ఎస్పీ కల్మేశ్వర్‌ సింగెనవర్‌
- వర్షాభావంతో చెరువులు, కుంటలు వెలవెల
- నిమజ్జనంపై ఆందోళన

3



డిండి ఆనకట్ట

కృష్ణా జలాల్లో సహజమైన హక్కు, ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయే నిర్వాసితులకు న్యాయమైన పరిహారం పేరుతో పూర్వపు పాలమూరు జిల్లాలో కొనసాగుతున్న ఐక్య ఉద్యమం వేడెక్కుతోంది. పాలమూరు అధ్యయన వేదిక, జాయింట్‌ యాక్షన్‌ కమిటీ ప్రారంభించిన ఈ ఉద్యమానికి జిల్లాలోని ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, వామపక్షాలు తోడవడంతో ప్రజా క్షేత్రంలో పోరాటం ఊపందుకున్నది. ఈనెల 14న నిర్వహించిన రౌండ్‌ టేబుల్‌ సమావేశం, తాజాగా ఈనెల 18 నుంచి నేటి(ఆదివారం) వరకు గ్రామగ్రామాన చేపట్టిన ప్రచారోద్యమం పాలమూరు జిల్లాల్లో కొత్త చర్చను తెరమీదకు తెచ్చాయి. స్వరాష్ట్రం సిద్ధించిన చారిత్రక సందర్భంలో కృష్ణాజలాల ఆధారిత ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు, భూనిర్వాసితులకు ఇస్తున్న పరిహారంలో వివక్ష లేకుండా వ్యవహరించాలనే డిమాండ్‌ బలంగా మారుతోంది. జిల్లా ప్రజల కన్నీళ్లు తుడిచేందుకు పాలమూరు ఎత్తిపోతలే జీవనరేఖ అని, దీన్ని జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలనే విషయంలో ఈ ప్రాంత నాయకులు గళం ఎందుకు వినిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

- మహబూబ్‌నగర్‌, ఆంధ్రజ్యోతి ప్రతినిధి



ఊపందుకున్న జల ఉద్యమం

- నీటి ఘోషపై సర్వత్రా చర్చ
- నదీజలాలు, ప్రాజెక్టులు, పరిహారంలో అన్యాయం జరుగుతుందనే భావన
- రేపు నియోజకవర్గ కేంద్రంలో ధర్నాలకు సమాయత్తం

7

కుంచె తిప్పిన రూప

- చిత్రకళలో రాణిస్తున్న ఉపాధ్యాయురాలు
- బాల్యం నుంచి పెయింటింగ్‌పై జిజ్ఞాస
- ప్రోత్సాహం లేకపోయినా పట్టుదలతో సాధన
- ఆకట్టుకుంటున్న ప్రత్యేక ప్రదర్శనలు









రూపాదేవి వేసిన చిత్రాలు

(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి) : బొమ్మ లేయడంపై బాల్యం నుంచి ఉన్న జిజ్ఞాస ఆమెను చిత్రకారిణిగా మలిచింది. విద్యార్థి దశలో సైనX్స, జాగ్రఫీ బొమ్మలేసినప్పుడు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ప్రశంసించిన మాటలు ఆమెను జీవితాంతం కుంచె వదలకుండా చేశాయి. పరిస్థితులు సహకరించకపోయినా, వేరే వృత్తిలో స్థిరపడినా, తన ప్రవృత్తి మాత్రం పేయింటింగేనని చాటి చెబుతున్నారు మహబూబ్‌నగర్‌కు చెందిన రూపాదేవి. దేవరకద్ర ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న రూపాదేవి చిన్నతనం నుంచి పెయింటింగ్‌లో ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చానని, దాని కోసం ప్రత్యేకించి ఎవరి వద్దా శిక్షణ పొందలేదని, ప్రముఖ చిత్రకారులందరినీ అనుకరిస్తూ తనకంటూ ఒకశైలిని రూపొందించుకున్నానని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు ప్రత్యేకంగా ఒక థీమ్‌తో పెయింటింగ్ ప్రదర్శన నిర్వహించలేదని, ఇకపై బాల్య వివాహాలు, జోగినీ దురాచారం, నీటిపొదుపు లాంటి అంశాలతో ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహిస్తానని రూపాదేవి అంటున్నారు.

వృత్తి బోధనైనా చిత్రకళపై మక్కువ

రూపాదేవికి బాల్యం నుంచే చిత్రకళపై ఆసక్తి. పాఠశాలలో చదువుకునే రోజుల్లో సైనX్స, జాగ్రఫీ డ్రాయింగ్స్ వేయడంలో దిట్టగా స్కూలంతా తనని అభినందిస్తుంటే, అదే ప్రేరణగా బొమ్మలేయడం మొదలుపెట్టారు. ఇంట్లో ఉన్న దేవతల ఫొటోలు, కుటుంబ సభ్యుల ఫొటోలు సైతం ఉన్నది ఉన్నట్లు గీసేవారు. పదోతరగతి చదివేనాటికే రూపాదేవికి చిత్రకళలో మంచి ప్రవేశం లభించినా, ఆ దిశగా ఆమెకు సరైన ప్రోత్సాహం లభించలేదు. ఇంటర్ తర్వాత ఫైనX ఆర్ట్స్ చదవాలని రూపాదేవి భావించినా, తల్లిదండ్రులు జీవితంలో స్థిరపడాలని, అందుకుపయోగపడే కోర్సులు చేయాలని సూచించడంతో తన ఆలోచనను విరమించుకున్నారు. ఒకవైపు చదువుకుంటూ, మరోవైపు తనలోని ఆసక్తికి అనుగుణంగా చిత్రకళను రూపాదేవి సాధన చేశారు. మ్యాగజైన్లు, పేపర్లలో వచ్చే పెయింటింగ్స్, వాటికి సంబంధిత వార్తలను చదువుతూ తన కళను మెరుగపరుచుకున్నారు. రవివర్మ, వడ్డాది పాపయ్య లాంటి చిత్రకారుల పెయింటింగ్స్‌ను చూసి వాటిని అనుకరిస్తూ తాను బొమ్మలు వేస్తూ వచ్చారు. టీచర్ ఉద్యోగంలో స్థిరపడ్డాక చిత్రకళలో మెరుగులు దిద్దుకునేందుకు మరింతగా కృషి చేశారు. మొదట్లో తన ఊహకు తోచినవిధంగా బొమ్మలేసిన రూపాదేవి, క్రమేపీ ప్రముఖ పేయింటర్లను కలవడం, వారి ఆర్ట్ ఎగ్జిబిషన్లు, ఆర్ట్ గ్యాలరీలను సందర్శించడం ద్వారా మెలకువలు తెలుసుకుంటూ, రకరకాల విధానాలను అవలంభిస్తూ వచ్చారు. ప్రధానంగా గూగుల్ వచ్చాక తన చిత్రకళ మరింత మెరుగుపరుచుకున్నారు. గూగుల్ సహాయంతో పలురకాల పెయింటింగ్స్‌ను సాధన చేయడంతో పాటు, పలువురు చిత్రకారుల శైలిని అధ్యయనం చేశారు.

పాలమూరు సాహిత్య వేదిక

ఆకట్టుకుంటున్న పెయింటింగ్స్..

వాటర్ కలర్స్, నేచురల్ కలర్స్, పెన్సిల్ స్క్రిప్ట్, శాండ్‌వర్క్ తదితర రకాలుగా రూపాదేవి వేసిన చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా ఒక థీమ్ అనేది లేకుండా వేర్వేరు సందర్భాల్లో వేర్వేరు అంశాలపై రూపాదేవి రూపొందించిన పెయింటింగ్స్ కళ్లకు కడుతున్నాయి. ముఖ్యంగా తాను వివిధ ప్రాంతాలకు వెళ్లినప్పుడు కళ్లకు కనిపించిన దృశ్యాలను ఒక్క నిమిషం మెదడులో నిక్షిప్తం చేసుకుంటే ఆ దృశ్యాన్ని ఉన్నది ఉన్నట్లుగా చిత్రీకరిస్తానని రూపాదేవి చెబుతున్నారు. మాతృదేవోభవ, గ్రామీణ స్త్రీలు, ప్రకృతి సౌందర్యం తదితర అంశాలతో రూపాదేవి వేసిన చిత్రాలు ఆకర్షణీయంగా ఉన్నాయి. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రూపాదేవి నిర్వహించిన పెయింటింగ్ ఎగ్జిబిషనX లో ఆమె ప్రదర్శించిన బొమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఆర్ట్ గ్యాలరీల్లో ప్రదర్శనలు..

హైదరాబాద్‌లోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో ఇప్పటివరకు మూడుసార్లు రూపాదేవి తన చిత్రాలను ప్రదర్శించారు. సినీ నటి జమున నుంచి కూడా ఒక సందర్భంలో ప్రశంసలందుకున్నారు. అదేవిధంగా వివిధ సందర్భాల్లో నిర్వహించిన పలు చిత్రకళా ప్రదర్శనల్లో రూపాదేవి తన చిత్రాలను ప్రదర్శించారు. ప్రత్యేకంగా ఆర్ట్ ఎగ్జిబిషనX నిర్వహించాలనే ఆలోచన తనకు రాలేదని, త్వరలో సరైన ప్రోత్సాహం లభిస్తే ఒక స్పెషల్ థీమ్‌తో ఎగ్జిబిషనX నిర్వహిస్తానని రూప చెబుతున్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఎస్‌ఏలకు జేఎల్‌గా పదోన్నతి కల్పించాలి

- పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి
- బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు



నవాబ్‌పేట : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హత గల స్కూల్ అసిస్టెంట్లను జూనియర్ లెక్చరర్లుగా వెంటనే నియమించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మరికంటి రాములు కోరుతున్నారు. శనివారం ఆయన స్థానికంగా 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు..

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్‌ఏలను జేఎల్‌గా నియమించాలని ఎందుకు డిమాండ్ చేస్తున్నారు..?

స్కూల్ అసిస్టెంట్లను తప్పనిసరిగా జూనియర్ లెక్చరర్స్‌గా ప్రభుత్వం వెంటనే నియమించాలి. దీని ద్వారా అర్హత కలిగిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించినట్లవుతుంది. ఈ డిమాండ్‌ను వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఎప్పటినుంచో చేస్తున్నాయి. నిరంతరం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాం. అయినా ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వంలో చలనం లేదు. వెంటనే ఈ అంశంపై చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉంది.

చాలా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేవు కదా..? ఈ అంశంపై మీరు ప్రభుత్వంపై ఎలాంటి వత్తిడి తెస్తారు..?

విద్యారంగంలో పాలమూరు జిల్లా అట్టడుగు స్థానంలో ఉంది. అయితే ఇప్పుడిప్పుడే ఈ స్థానం మెరుగుపడుతుంది. కానీ చాలా పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఎక్కడ చూసినా మరుగుదొడ్లు లేక విద్యార్థులు పంట పొలాల్లోకి వెళ్తున్నారు. ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం ఈ అంశంపై దీర్ఘంగా ఆలోచించి చర్యలు తీసుకోవాలి. అలాగే చాలా చోట్ల వసతులు లేక మహిళా ఉపాధ్యాయులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయంపై గతంలో బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించాం.

ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుంది..?

జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉండడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ఏదైనా ఓరోజు ఆ ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకపోతే ఆరోజు పాఠశాలకు తాళం పడేపరిస్థితి నెలకొంది. అలా కాకుండా ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయిస్తే బాగుంటుంది. లేదా విద్యా వలంటీర్లను వెంటనే ఏర్పాటు చేయాలి.

ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి కదా.. దీనిపై మీరేమంటారు..?

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా సమయపాలన పాటించి విధులకు హాజరైతే బాగుంటుంది. అలాగే ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షకులను నియమించాలి.

విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఏం చర్యలు తీసుకోవాలి..?

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్లను వెంటనే నియమిస్తే బాగుంటుంది. స్వీపర్లు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదులను కూల్చేసి వాటిస్థానంలో కొత్తవాటిని నిర్మించాలి. దీన్ని వల్ల పాఠశాల చాలా వరకు వ్యవస్థ మెరుగుపడే అవకాశం ఉంది.

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ కొరవడిందన్న వాదనలు ఉన్నాయి కదా.. దీనిపై మీ అభిప్రాయం..?

ప్రస్తుతం ఉన్న మండల విద్యాధికారులకు పూర్తి అధికారాలు ఇచ్చి డిప్యూటీ డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. దీని వల్ల మండల, డివిజనX స్థాయిల్లో విద్యా వ్యవస్థ మెరుగుపడుతుంది. దీంతో ప్రభుత్వం నిర్ధేశించుకున్న లక్ష్యం నెరవేరే అవకాశం ఉంది.

ప్రభుత్వం విరివిగా గురుకులాలు ఏర్పాటు చేస్తుంది. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యే అవకాశం ఉందా..?

తెలంగాణ ప్రభుత్వం గురుకులాలు ఏర్పాటు చేయడం శుభపరిణామం. అదే తరుణంలో ప్రతి పాఠశాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి. గురుకుల పాఠశాలల ఏర్పాటుతో ఇంతకుముందున్న బడులకు వచ్చిన నష్టమేమిలేదు.

పేటకు నేడు జైపాల్‌రెడ్డి రాక

నారాయణపేట టౌన్ : పట్టణానికి కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి ఆదివారం రానున్నారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇనX చార్జి సరాఫ్ కృష్ణ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మధ్యాహ్నం 3గంటలకు జైపాల్‌రెడ్డి నియోజకవర్గంలోని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులతో సమావేశం అవుతారన్నారు. ఈ సమావేశంలో ప్రజావ్యతిరేక విధానాలపై ఈ ప్రాంతానికి సాగునీరు అందించే విషయమై ప్రభుత్వం చర్చించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు హాజరు కావాలని ఆయన సూచించారు. సమావేశంలో నాయకులు కెంచె నారాయణ, రమేష్, మహమూద్, మహ్మద్ ఖురేషి, అశోక్ తదితరులున్నారు.

ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు

ఆధ్యాత్మికం

జడ్చర్ల : పట్టణంలోని తాటిచెట్టు మైసమ్మ దేవాలయంలో ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తాటిచెట్టు కింద మైసమ్మ దేవాలయం ఉండడమే ఈ దేవాలయానికి ఉన్న ప్రాధాన్యం. ఆలయ విశేషాలు పూజారి బాలయ్య మాటల్లోనే.. సుమారు వంద సంవత్సరాల క్రితమే పెద్దబావి గట్టుపై తాటిచెట్టు కింద మైసమ్మ వెలిసిందని పెద్దలు చెప్తారు. ఈ దేవాలయంలో ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తమ వంశం సభ్యులమే సుమారు 55 సంవత్సరాలుగా అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నాం. ప్రతి సంవత్సరం అమ్మవారికి బోనాల పండుగను ఘనంగా చేస్తాం. భక్తుల కోరికలు తీర్చే అమ్మవారిగా తాటిచెట్టు మైసమ్మ దేవత నిత్య పూజలందుకుంటుంది. పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఇక్కడికి వస్తుంటారు.



బాలయ్య



మైసమ్మ మూల విరాట్

వేతన సంఘం సిఫారసుల అమలుపై

ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

- తెలంగాణ వైద్యఆరోగ్య శాఖ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపల్లి రాజేందర్

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): వైద్య ఆరోగ్య శాఖలో వేతన సంఘం సిఫారసును అమలు చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపల్లి రాజేందర్ అన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ గజిటెడ్ అధికారుల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అధికారులు, ఉద్యోగుల సంక్షేమం కోసం తమ సంఘం అన్ని విధాల ముందుంటుందన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేవరకు పోరాటాలు చేస్తామన్నారు. అనంతరం ఉత్తమ అవార్డు పొందిన డీఎంఅండ్‌హెచ్‌వో డా.హరిశ్చంద్రరెడ్డి, జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.రాంకిషన్‌లను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో టీజీవో నాయకులు రామాంజనేయులు, వేణుగోపాల్‌రెడ్డి, భీంరెడ్డి, రవిశంకర్‌లతో పాటు ఉమ్మడి జిల్లాల గజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు జూపల్లి రాజేందర్



జిల్లా కేంద్రంలోని పారెస్టు కార్యాలయం దగ్గర ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడు, పాతపాలమూరులో నిర్వాహకులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎస్పీ

దండాలయ్యా..!ఉండ్రాలయ్యా.!!

మహబూబ్‌నగర్: గణేష్ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో ముస్తాబు చేసిన మండపాల్లో శుక్రవారం వివిధ ఆకృతుల్లో గణనాథులు కొలువుదీరారు. రోజంతా నిర్వాహకులు వేడుకల్లో సందడి చేయగా, సాయంత్రం నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వర్షం కురుస్తున్నా భక్తులు పూజలు చేశారు. నిర్వాహకులు మండపాలను భారీ అలంకరణలతో ముస్తాబు చేశారు. జిల్లా కేంద్రంతో పాటు జడ్చర్ల, నారాయణపేట, మక్తల్‌లలో గణనాథులు అధిక సంఖ్యలో కొలువుదీరారు. పోటీపడి పెద్ద సైజుల్లో విగ్రహాలను కొనుగోలు చేశారు. గతేడాది వేలంలో లడ్డూను దక్కించుకున్న వారు ఈ సారి విగ్రహాలను ఇప్పించారు.

జిల్లా కేంద్రంలో ఆరు రోజులు..

జిల్లా కేంద్రంలో ఆరు రోజులు, నారాయణపేటలో 11 రోజుల పాటు వినాయకులు పూజలందుకోనున్నారు జిల్లా కేంద్రంలో మూడడుగుల నుంచి 23 అడుగుల ఎత్తు వరకు విగ్రహాలను ఏర్పాట ుచేశారు. పాతపాలమూరు. రాంనగర్, బ్రాహ్మణవాడి, బండ్లగేరి, రాజేంద్రనగర్, శివశక్తినగర్‌లలో భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. పాతపాలమూరులో ఏర్పాటు చేసిన గణనాథుడు హైదరాబాద్‌లోని బాలాపూర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని పోలి ఉంది. జడ్చర్ల నటరాజ్ వీధిలో శ్రీవిద్యా గణపతి విగ్రహం ఆకట్టుకుంటుంది. శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని మున్సిపాలిటీ, షాషాబ్‌గుట్టలో మండపాల వద్ద అన్నదానం చేశారు. జిల్లా అంతటా మట్టి విగ్రహాలను భారీగానే ఏర్పాటు చేశారు. ఆరు నుంచి ఎనిమిది అడుగుల వరకు ఇవి ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఇన్‌చార్జి ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్ ప్రత్యేక పూజలు నిర్వహిచారు. పాత పాలమూరులో మండపాల నిర్వాహకులతో మాట్లాడారు. నిబంధనలు పాటించాలని చెప్పారు. బందోబస్తు వివరాలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ పలుచోట్ల పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలోని పాతపాలమూరు, భగీరథకాలనీ, వాసవీ కణ్యకాపరమేశ్వరి ఆలయం, హమాలి సంఘం, మేదరి సంఘం, టీడీగుట్ట, శివశక్తినగర్‌లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద పూజల్లో పాల్గొన్నారు. దేవరకద్ర మండలం పేరూర్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పూజలు చేశారు. ఆయా చోట్ల స్థానిక ప్రజాప్రతినిధులు పూజల్లో పాల్గొన్నారు.

వరుణుడి కోసం

జిల్లా అంతటా భారీ స్థాయిలో గణనాథులు కొలువుదీరగా నిమజ్జనం కోసం నీళ్లు లేకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం జిల్లాలో ఈ ఏడాది వర్షాభావం కారణంగా చెరువుల్లోకి నీళ్లు రాలేదు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి ఐదడుగులలోపు విగ్రహాలను హన్వాడ చెరువు, అంతకుమించి ఉన్న విగ్రహాలను బీచుపల్లికి తరలిస్తుంటారు. చిన్న విగ్రహాలను గ్రామాల్లోని చెరువుల్లోనే నిమజ్జనం చేసేవారు. ప్రస్తుతం నీళ్లు లేకపోవడంతో నిమజ్జనం సమయానికి వర్షం కురవాలని భక్తులు కోరుతున్నారు. బీచుపల్లిలో కూడా నీళ్లు లేకపోవడంతో ఆందోళన వ్యక్తమౌతోంది.

వాగ్దానాలను మరిచిన సీఎం

- బీజేపీ ఎమ్మెల్యే ప్రభాకర్
- మక్తల్‌లో మహాధర్నా

మక్తల్: ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యమంత్రి మరిచారని బీజేపీ ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్ ఆరోపించారు. శనివారం స్థానికంగా అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేయాలని, డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇవ్వాలని మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని మీయాపూర్‌లో భూ కుంబ కోణంలో దాదాపు వెయ్యి కోట్ల ప్రభుత్వ భూములు చేతులు మారాయని ఆరోపించారు. వేల కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములను కొందరు ప్రభుత్వ పెద్దలు కబ్జా చేశారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఏ పథకం చేపట్టినా గజ్వేల్, సిరిసిల్లా, సిద్దిపేట, నిజామాబాద్ నియోజకవర్గాల్లోనే అమలు చేస్తున్నారని, మిగతా ప్రాంతాలను విస్మరించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ పాలనకు ప్రజలు చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. అంతకుముందు నల్లజానమ్మ దేవాలయం నుంచి బీజేపీ రాష్ట్ర సంపర్క్ అభియాన్ చైర్మన్ కొండయ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ ఓంప్రకాష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, నింగిరెడ్డి, కొండయ్య, జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, నాయకులు భాస్కర్, సోమశేఖర్ గౌడ్, కర్నెస్వామి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభాకర్

నేను ఆత్మహత్య చేసుకుంటున్నా..

- ఆర్థిక ఇబ్బందులే కారణం
- గ్రామస్థులకు ఫోన్ చేసి గులికల మందు తాగిన వ్యక్తి
- సెల్‌టవర్ ఆధారంగా ఫతేపూర్ అడవిలో గుర్తింపు

మహ బూబ్‌నగర్ క్రైం: 'ఆర్థిక ఇబ్బందులున్నాయి. కుటుంబాన్ని పోషించలేకపోతున్నా. ఇక బతకడం కష్టం. ఆత్మహత్య చేసుకుంటున్నా'అని ఓ వ్యక్తి స్నేహితులు, ప్రజాప్రతినిధులకు ఫోన్ చేసి గులికలు తాగాడు. సెల్‌వర్ నెట్‌వర్క్ ఆధారంగా అతన్ని గుర్తించి, ఆస్పత్రికి తరలించారు. గ్రామస్థులు, పోలీసుల వివరాల ప్రకారం బోయపల్లికి చెందిన శివయ్య మేస్త్రీపని చేస్తున్నాడు. ఆయనకు నలుగురు అమ్మాయిలు ఉన్నారు. గ్రామానికి చెందిన కొంత మందితో కలిసి ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇటీవలే ఫైనాన్స్‌లో పెట్టిన డబ్బులు వాపస్ తీసుకున్నాడు. అయినా ఇబ్బందులు చుట్టుముట్టాయి. నలుగురు అమ్మాయిలలో ఒకరి వివాహం జరిపించాడు. ఆర్థిక ఇబ్బందుల ఎక్కువ అవడంతో శనివారం ఉదయం 8:30 గంటలకు ఫతేపూర్ మైసమ్మ అడవిలోకి వెళ్లాడు. గ్రామానికి చెందిన పలువురికి ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నాని చెప్పాడు. ఎక్కడున్న సంగతి చెప్పలేదు. పోలీసులు నెట్‌వర్క్ ద్వారా ఫతేపూర్ నుంచి ఫోన్ వచ్చిందని గుర్తించారు. గ్రామానికి చెందిన 20 నుంచి 30 మంది అడవిలో గాలించి, అతన్ని గుర్తించారు. అప్పటికే గుళికలు తాగడంతో చికిత్స నిమిత్తం ఎస్వీఎస్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కోలుకుంటున్నాడు.

కొలువుదీరిన లంబోదరుడు

- ఘనంగా వినాయక చవితి
- పలుచోట్ల మట్టి ప్రతిమలు

హన్వాడ : వినాయక చవితిని మండల ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. వాడవాడలా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. హన్వాడ ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహానికి టీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొండ లక్ష్మయ్య, జంబులయ్య తదితరులు పూజలు చేశారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన మట్టి విగ్రహానికి డీసీసీ జిల్లా కార్యదర్శి కొండ బుచ్చిరెడ్డి పూజలు నిర్వహించారు. ఈ ఏడాది గ్రామంలో ఎక్కువ శాతం మట్టి ప్రతిమలనే ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లోనూ గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేయగా, కొన్ని గ్రామాల్లో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో మాధవులుగౌడ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గండీడ్ : మండల వ్యాప్తంగా లంబోదారుడి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఏ గ్రామంలో చూసినా భక్తి గీతాలతో, భజన సంకీర్తనలతో మారుమోగాయి. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలందించి అన్నదానం చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు ఉన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. జమిస్తాపూర్ ఆంజనేయస్వామి దేవాలయం, కోటకదిర గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సావిత్రి, వెంకటేష్ యాదవ్, శశిధర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, నాని, శ్రీకాంత్ , మహేష్, కిశోర్‌తో పాటు మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



కోటకదిర గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడు



హన్వాడలో పూజలు నిర్వహిస్తున్న టీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు



మహ్మదాబాద్‌లోని రాజేందర్‌రెడ్డి కాలనీలో వినాయకుడికి పూజలు చేస్తున్న ప్రజలు

రాష్ట్రంలోనూ అధికారంలోకి వస్తాం..

- తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి

పెద్దదర్పల్లి (హన్వాడ) : బీజేపీ తెలంగాణలో బలపడుతుందని, వచ్చే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పెద్దదర్పల్లిలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 17ను ప్రభుత్వమే విమోచన దినంగా పాటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ నాయకులు అధికారికంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించడం దారుణమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చడం లేదని ఆరోపించారు. వచ్చే నెలలో పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా పాలమూరులో పర్యటించనున్నారని తెలిపారు. జిల్లాలోని పలువురు ముఖ్యులు బీజేపీలో చేరనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టపర్చేందుకు ఓ ప్రణాళిక సిద్ధం చేశామని, అందుకనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు పడాకుల బాల్‌రాజ్, నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ వెంకటయ్య, రాములు పాల్గొన్నారు.



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

‘పురుగుల బియ్యం సరఫరాపై నివేదికలందిస్తాం’

గండీడ్ : పురుగుల బియ్యం సరఫరాపై నివేదికలందిస్తామని హైదరాబాద్ నుంచి వచ్చిన విజిలెన్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున చౌదరి అన్నారు. శనివారం ఆయన స్థానిక మాడల్ పాఠశాలలోని బియ్యాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో, వంట ఏజెన్సీ వారితో చర్చించారు. ఇలాంటి బియ్యం ఎన్ని రోజుల నుంచి సరఫరా అవుతున్నాయని ప్రశ్నించగా విద్యార్థులు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ముక్కిన బియ్యం పురుగులతో రావడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వంట ఏజెన్సీ వారిని, పాఠశాల సిబ్బందిని ప్రశ్నించారు. ఇలాంటి బియ్యంతో విద్యార్థులకు ఏవిధంగా భోజనం వడ్డిస్తున్నారన్నారు. స్థానిక సర్పంచ్ బి.గోపాల్ పాఠశాలలోని సమస్యలను అధికారి దృష్టికి తీసుకువచ్చారు. గతంలో కూడా ఆంధ్రజ్యోతి దినపత్రికలో పురుగులతో బియ్యం వస్తున్నాయని కథనాలు వచ్చాయని, ఆ కథనాలను మండల సర్వసభ్య సమావేశంలో పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డిరెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. పురుగుల బియ్యాన్ని వెంటనే తీసుకెళ్లి వేరే వాటిని పాఠశాలకు అందించాలని చెప్పినా అధికారులు పట్టించుకోలేకపోయారన్నారు. బియ్యాన్ని పరిశీలించి నివేదికలను ఉన్నత స్థాయి అధికారులకు అందిస్తామని విజిలెన్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



మాడల్ పాఠశాలలో అన్నాన్ని పరిశీలిస్తున్న అధికారి

‘భారతీయ సంస్కృతి, పండుగలను పరిరక్షించాలి’

గండీడ్ : భారతీయ సంస్కృతి, పండుగలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని విభాగ్ సత్సంగ్ ప్రముఖ్ రాచాల జనార్దన్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని మహ్మదాబాద్ ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన హిందూవాహిని సమావేశంలో మాట్లాడారు. ఎన్నో తరాల నుంచి పెద్దలు ఆచరిస్తూ వస్తున్న పండుగలను ప్రతి ఒక్కరు భక్తిభావంతో చాటుకొని హిందూ ధర్మాన్ని కాపాడాలన్నారు. ఆచార వ్యవహారాలు, మనిషి యొక్క ఆరోగ్య సూత్రాలను రాబోయే తరం పాటించినట్లైతే హిందూ ధర్మాన్ని కాపాడిన వారవుతారన్నారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు టి.అనంతయ్యగుప్త, మహిళా మండలి అధ్యక్షురాలు వెంకటమ్మ, కె.బాలయ్య, లక్ష్మీనారాయణ, రాధాకృష్ణమూర్తి, శ్రీరాములు, బాల్‌చందర్, జనార్దన్ చారి, అంజనేయులు, తిరుమలచారి పాల్గొన్నారు.

హన్వాడ మండల అధికారుల నంబర్లు

తహసీల్దార్	9000101448
ఎంపీడీఓ	8008901009
ఎస్సై	9490619630
విద్యుత్ శాఖ ఏఈ	9440813462
వ్యవసాయ శాఖ ఏఓ	7288894301
ఏఈ పీఆర్	9440296836
ఎంఈఓ	9441251313
ఆయుర్వేదిక్ డాక్టర్	9440770070
ఏపీఎం	8790990669
ఏపీఓ	7095504061
ఇరిగేషన్ ఏఈ	9494268002
వాటర్‌గ్రిడ్ ఏఈ	7995660183
ఆర్ఎంబీ ఏఈ	9440819271
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660181

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

హన్వాడ మండల సర్పంచుల నంబర్లు

హన్వాడ	9440005876
ఇబ్రహీంబాద్	9618155796
వేపూర్	9963626996
పెద్దదార్‌పల్లి	9505558102
టంకర	9490696186
మాదారం	9573472775
తిరుమలగిరి	8978921035
కొత్తపేట్	9440351686
బుద్దారం	8886102102
గుడ్డి మల్కాపూర్	9441301607
నాయినోనిపల్లి	9705349004
కొనగట్టుపల్లి	9490127582
మునిమోక్షం	9505558102
గొండ్యాల	9951974444
కిష్టంపల్లి	9949105916
షేక్‌పల్లి	9502475268
అయోధ్యనగర్	9441922453
దాచకపల్లి	8978576491
సల్లోనిపల్లి	7416462418

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటు న్నారా..
మాకు ఉప్పందించండి..

హన్వాడ	94411 66082
మహబూబ్‌నగర్ రూరల్	81067 53804
గండీడ్	96407 05466

కేసీఆర్‌కు హిట్లర్ అవార్డు ఇవ్వాలి

● వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్

నాగర్‌కర్నూల్ టౌన్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతు అవార్డుకు బదులుగా హిట్లర్ అవార్డు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ ఏద్దేవా చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సుమారుగా 3500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా సీఎం కేసీఆర్ ఏ ఒక్కరిని పరమార్శించిన పాపాన పోలేదని అన్నారు. రైతులు, కూలీలు, విద్యార్థులు ప్రజా సమస్యలపై గళమెత్తిన గొంతులకు తెలంగాణ ద్రోహులుగా ముద్రలు వేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడానికి వేదికగా ఉన్న ఇందిరాపార్కు ధర్నా చౌక్‌ను ఎత్తివేసి టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం గొంతు నొక్కిందని అన్నారు. గత వేసవిలో పని చేసిన ఉపాధి హామీ కూలీలకు డబ్బులు ఇప్పటికి చెల్లించక పోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఉపాధిహామీ పథకానికి సంబంధించిన 2000 వేల కోట్ల నిధులు మిషన్ కాకతీయ పథకానికి మళ్లించి ఉపాధి కూలీల పొట్టను కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వీడి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్, లాలు, మల్లయ్య, హైమద్, శివయ్య, నాగరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సంఘటితమై పోరాడితేనే జిల్లాకు సాగునీరు

● రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

గద్వాలటౌన్: సాగునీటి కేటాయింపుల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడమే కాదు, సంఘటితమై పోరాడితేనే తగిన న్యాయం జరుగుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. పాలమూరు అధ్యాయన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని టీఎన్జీవో భవన్ లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మిక, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. తొలుత మాట్లాడిన పాలమూరు అధ్యయన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవాచారి రంగారెడ్డి పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని రెండు దశలుగా చేపట్టామన్నారు. వరదనీటి ఆధారంగా ఉమ్మడి జిల్లాలో గతంలో ఆమోదం లభించిన ప్రాజెక్టులను టీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చిన రీతిలో ఆకృతులు మార్చుతూ గందరగోళానికి తెర తీసిందన్నారు. ఈ క్రమంలో నీటి వాటా కోసం రైతులు ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. కాంగ్రెస్ నాయకుడు గడ్డం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టులపై ప్రభుత్వానికి స్పష్టత కరువైందన్నారు. పైగా ప్రశ్నించిన ప్రధాన ప్రతిపక్షాన్ని ప్రాజెక్టులకు అడ్డుపడుతుందంటూ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పట్ల చిత్తశుద్ధి చూపకుండా మాయమాటలు చెపుతూ కాలం వెళ్లదీస్తుందని ఆరోపించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏవైనా ప్రజా సమస్యల పరిష్కారమే ఏజెండాగా పనిచేస్తున్న ప్రజాసంఘాలు, ప్రొఫెసర్లకు రాజకీయ వివక్షను అంటగట్టడం ప్రభుత్వ దివాళా కోరుతనమన్నారు. కాగా పీఏవీ నిర్వహించతలపెట్టిన ఆందోళనలో రైతులు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే లా కృషి చేయాలని నిర్ణయించారు. సమావేశంలో ఎక్బాల్‌పాష, ప్రభాకర్, గోపాల్, గోపాల్‌రావు, పటేల్ ప్రభాకర్, వీవీ నర్సింహ, మున్నాభాషా, అతికూర్‌రహిమాన్, రాములు, బాలగోపాల్‌రెడ్డి, దామోదర్‌నాథ్, నాగర్‌దొడ్డి వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవాచారి

గణపతికి 101 కిలోల లడ్డూ వితరణ



లడ్డూను సమర్పిస్తున్న దాత ఏఆర్ యాదవ్

పదర: మండల కేంద్రంలోని వివేకానంద కాలనీలో ప్రతిష్ఠించిన గణపతికి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఏఆర్ యాదవ్ 101 కిలోల లడ్డూను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదర గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తే 101 కిలోల లడ్డూను అందిస్తానని మొక్కుకున్నానని, విఘ్నేశ్వరుడు దయతలచి పదర గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించేలా చేశాడని మొక్కు తీర్చినందుకు లడ్డును వితరణ చేస్తున్నట్లు తెలిపారు.

టీడీపీ ఆవిర్భావంతోనే తెలుగు ప్రజలకు స్వాతంత్ర్యం

● త్వరలోనే కార్యకర్తలకు శిక్షణ తరగతులు
● టీ టీడీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బక్కని నర్సింహులు

కల్వకుర్తి అర్బన్: టీడీపీ ఆవిర్భావంతోనే తెలుగు ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని టీటీడీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బక్కని నర్సింహులు తెలిపారు. ఎన్ టీ రామారావు స్థాపించిన టీడీపీని, ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు నడుం బిగించాలని కోరారు. కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో టీటీడీపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం మండలాధ్యక్షుడు బ్రహ్మం అధ్యక్షతన జరిగింది. సమావేశంలో బక్కని నర్సింహులు మాట్లాడుతూ... టీడీపీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి ప్రజలకు స్వేచ్ఛా వాయువులను అందించిన ఘనత ఎన్టీఆర్‌దేనని పేర్కొన్నారు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు, త్వరలోనే టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి లోకేష్ సారథ్యంలో పాలమూరు జిల్లాలో టీడీపీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే రూ.67లక్షలు పార్టీ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి సింగం బాలస్వామిగౌడ్, టీడీపీ సీనియర్ నేత మోపతయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పర్వత్‌రెడ్డి, టీడీపీ కల్వకుర్తి మండల ప్రధాన కార్యదర్శి పీ.తిమ్మయ్య, గుండూర్ మాజీ సర్పంచ్ పర్వత్‌రెడ్డి, నాయకులు ఖాజా, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నర్సింహులు

శ్రీవారికి జోడు పంచెలు సమర్పించడం

తెలంగాణకే గర్వకారణం

● శ్రీవారి సేవకులు పెద్దికోట్ల వెంకటేశ్వర్లు



జోడు పంచెల పూజలో పాల్గొన్న శ్రీవారి సేవకులు

పెబ్బేరు: కలియుగ దైవం అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు వెంకటేశ్వరస్వామికి జోడు పంచెలు సమర్పించడం తెలంగాణకే గర్వకారణమని హిందూధర్మ ప్రచార పరిషత్, శ్రీవారి సేవకులు పెద్దికోట్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా గద్వాల నుంచి 350 ఏళ్లుగా శ్రీవారికి జోడు పంచెలు సంస్థానం నుంచి సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా ఈ ఏడాది 40 రోజులుగా నిష్టతో గోవింద నామస్మరణతో తయారు చేసిన జోడు పంచెలు శుక్రవారం గద్వాలలో పూజల అనంతరం తిరుమలకు తరలించినట్లు తెలిపారు. స్వామి వారికి సమర్పించిన జోడు పంచెలు దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదటి రోజు మూల విరాట్‌కు తొడుగుతారని తెలిపారు. స్వామికి సమర్పించిన జోడు పంచెలను తాకడంఅదృష్టంగా బావిస్తున్నట్లు చెప్పారు. జోడుపంచెలు తయారు చేసిన మహంకాళి కరుణాకర్ బృందాన్ని వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు సన్మానించారు.

డిండికి నీటి తరలింపు ఆపాలి

● సీపీఎం నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి పర్వతాలు



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

అచ్చంపేట: నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీటి తరలింపును ఆపి నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. శనివారం అచ్చంపేట సీఐటీయూ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోతున్న ఉమ్మడి పాలమూర్ ప్రజలకు సాగు, తాగునీరు ఇవ్వకుండా ఇతర జిల్లాలకు తరలించుకు పోవడం సరైంది కాదని, భూములు కోల్పోయి నిర్వాసితులౌతున్నది ఇక్కడి రైతులు, ప్రజలు అయితే ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన తరువాతే ఇక్కడి నుంచి నీటిని తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. పాలమూరు పథకంలో నార్లాపూర్ నుంచి డిండి పేరిట నీరు తరలింపు ఆపాలని, కృష్ణా నీటిని నల్గొండ జిల్లాకు నీరు కావాలనుకుంటే శ్రీశైలం దిగువన ఉన్న నాగార్జున్‌సాగర్‌నుంచి నీరు తరలించుకోవచ్చని ఆయన కోరారు. నిర్మాణం చివరలో ఉన్న భీమా, కల్వకుర్తిచ కోయిల్‌సాగర్, నెట్టెంపాడు ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలన్నారు. చంద్రసాగర్ నుంచి అమ్రాబాద్ మండలానికి ఎత్తిపోతల ద్వారా తుమ్మన్‌పేట నుంచి బల్మూర్‌కు ఎత్తిపోతల ద్వారా ఆయా గ్రామాలకు నీరందించాలన్నారు. ఈ నెల 28న అన్ని నియోజకవర్గాలలో ఈ విషయంపై సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశ్యానాయక్, మహేందర్, శంకర్, నాగరాజు, అహ్మద్ తదితరులు ఉన్నారు. ఈ ధర్నా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఆస్పత్రిని సందర్శించిన డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో

తిమ్మాజిపేట: తిమ్మాజిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రిని జిల్లా ఉపవైద్యాధికారి వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఇస్మాయిల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రుబెల్లా వ్యాక్సినేషన్ ఏవిధంగా జరుగుతుంది, ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు, ఇ-ఔషధి, ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు వస్తున్న రోగుల సంఖ్య, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణపై వైద్యసిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆయన వెంట సూపర్‌వైజర్ గౌస్, ఫార్మసిస్ట్ బాలరాజు, ఆరోగ్యమిత్ర విష్ణు, తదితరులున్నారు.

లట్టుపల్లి వైద్యాధికారికి షోకాజ్ నోటీసు

నాగర్‌కర్నూల్ వైద్యవిభాగం: విధులకు గైర్హాజరైన లట్టుపల్లి వైధ్యాదికారికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.సుధాకర్ లాల్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. శనివారం బిజినేపల్లి మండలంలోని లట్టుపల్లి గ్రామ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ ఓ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి డాక్టర్ మహేశ్వరి కొంతకాలంగా అధికారుల అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అవుతుందనే కారణంతో షోకాజు నోటీసు జారీచేశారు.

సినిమా గ్రాఫ్

వెంకటరమణ: వివేకం
దేవి : ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర: జయజానకినాయక
శ్రీనివాస : అర్జున్ రెడ్డి

● ఇంటర్వ్యూ

ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్ఠతకు చర్యలు

● మిడ్జిల్ తహసీల్దార్ పాండునాయక్



మిడ్జిల్ : గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా రేషన్ సరుకుల ను అందజేసేందుకు అన్నివిధాలా చర్యలు చేపట్టనున్నట్లు తహసీల్దార్ పాండునాయక్ తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా మరింత పటిష్ఠపర్చేందుకు చర్యలు చేపట్టనున్నామని, ఈ పాస్ మిషన్ ద్వారా రేషన్ లబ్ధిదారులకు సరుకులను అందిస్తున్నామని శనివారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలను వివరించారు.

మండలంలో ఈపాస్ మిషన్లు ఎన్ని ఉన్నాయి..?

మొత్తం 18 గ్రామ పంచాయతీలకు గాను 22 రేషన్ దుకాణాలున్నాయి. మొత్తం 22 దుకాణాల్లో వీటిని ఏర్పాటుచేశాం.

ఈ పాస్ మిషన్‌లు వచ్చాక రేషన్ సరుకులు మిగులుతున్నాయా..?

ఈ పాస్ మిషన్‌లు లేకముందు 1,684 క్వింటాళ్ల బియ్యాన్ని రేషన్ దుకాణాలకు సరఫరా చేసేవాళ్లం. ఒక్కోనెలలో ఎక్కువగా బియ్యం మిగులుతున్నాయి. లబ్ధిదారులు బియ్యం తీసుకపోతే తక్కువగా మిగులుతున్నాయి.

కొన్ని గ్రామాల్లో ఈ పాస్ మిషన్‌లు సక్రమంగా పనిచేయడం లేదనే ఆరోపణలున్నాయి?

ఇంతకుముందు గ్రామాల్లో సిగ్నల్స్ రాక, సాంకేతిక కారణాల వల్ల అక్కడక్కడ ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రస్తుతం టెక్నీషియన్ తో సరిచేయించి లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నాం.

గ్రామాల్లో కొందరు లబ్ధిదారుల వేలిముద్రలు రావడం లేదని అంటున్నారు మీరేమంటారు.?

ఈ విషయంపై డీలర్లు ఫిర్యాదు చేశారు. వేలిముద్రలు రాని వారి పేర్ల లిస్టును ఇప్పటికే తీసుకోవడం జరిగింది. ఆయా గ్రామాల్లో వీఆర్వోల ద్వారా లబ్ధిదారులను గుర్తించి సరుకులను పంపిణీ చేస్తాం.

రైతులను అడుక్కోనిస్తారా..?

● ప్రశ్నించే ప్రతిపక్షాలను అణగదొక్కేందుకు యత్నిస్తున్న కేసీఆర్
● ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల సమ్మతంతో మార్కెట్ ధరకు పరిహారం ఇవ్వాలి
● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి



జడ్చర్ల మండలం వల్లూరులో నిర్వాసితులతో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడవెంకట్‌రెడ్డి

జడ్చర్ల: రైతులను అడుక్కుని బతికే స్థితికి తీసుకవస్తారా.? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం జడ్చర్లలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టుల నిర్మాణంలో సేకరిస్తున్న భూములకు ఒక్కో ప్రాంతంలో ఒక్కో ధరను రైతులకు అందిస్తున్నారని, ఇదేమి పద్ధతని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో నిర్మిస్తున్న ఉదండాపూర్ రిజర్వాయర్, పోలేపల్లి సెజ్‌కు అతి సమీపంలో ఉందన్నారు. పోలేపల్లి సెజ్‌లో ఒక్కో ఎకరాను రూ.50లక్షలకు విక్రయిస్తున్న ప్రభుత్వం, భూసేకరణలో రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న భూములకు ఎకరాకు రూ.5.50లక్షల నుంచి రూ.6.50లక్షలు ఇస్తామనడమేంటన్నారు. వల్లూరు, ఉదండాపూర్ గ్రామాలు జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్నాయని, విలువైన భూములకు తక్కువ పరిహారం ఇవ్వడం సరైంది కాదన్నారు. గోదావరి జలాలు పూర్తిగా ఉపయోగించుకోవాలని, కృష్ణ జలాల వాటా దక్కాలని సీపీఐ పోరాటం చేసిందని వివరించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు వెయ్యి కోట్ల రూపాయల నిధులు వెచ్చించి ఉంటే ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవన్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అణగదొక్కేందుకు యత్నిస్తున్నారన్నారు. ఉదండాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న నిర్వాసితులకు ఎకరాకు రూ.20లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వల్లూరు, ఉదండాపూర్‌లలో పర్యటన : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో నిర్మిస్తున్న ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో ముంపునకు గురవుతున్న వల్లూరు, ఉదండాపూర్ గ్రామాలలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడవెంకట్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈర్లనరసింహ, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, వెంకట్రాములు, అంజయ్యనాయక్, కృష్ణయ్య, కృష్ణ, నరేశ్, ఆల్వాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలలు నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలి

● ఎంపీపీ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్

నవాబ్‌పేట: బాలలు నిర్ణయాత్మక శక్తిగా ఎదిగేందుకు అందరు కృషి చేయాలని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామస్థాయి బాలల హక్కుల సంరక్షణ కమిటీ శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. 10 నుంచి 19 సంవత్సరాలలోపు బాలబాలికలు తమ హక్కులను కాపాడుకోవాలని, బాల్య వివాహాలు, బాల కార్మికులుగా మారి నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ అనంతప్ప, ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఏసీ క్లబ్ పీడీ చంద్రశేఖర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం బారులు తీరిన రైతులు

బాలానగర్: మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయం ముందు స్థానిక రైతులు యూరియా కోసం ఉదయం బారులుతీరి నిల్చున్నారు. స్టాక్ తక్కువగా రావడంతో తమకు యూరియా దొరుకుతుందో, దొరకదో అన్న ఆందోళనతో దిగులు చెందారు. కాగా, వి ండోలోని సిబ్బంది ఉడిత్యాల గ్రామంలోని స్టాక్ పాయింట్‌లో యూరియా అందుబాటులో ఉందని తెలియజేయడంతో రైతులు ఆ గ్రామానికి బయలుదేరారు. కాగా, నెలరోజుల నుంచి వర్షాలు లేకపోవడం, గురు, శుక్రవారాల్లో కురిసిన కొద్దిపాటి వర్షానికి భూమి నిండుగా తడవకున్నా ఆశచావని అన్నదాతలు యూరియా వేయాలని ప్రయత్నించడం చూసిన వారిని ఆవేదనకు గురిచేసింది.

వంశీ సీబీసీసీ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు

జడ్చర్లఅర్బన్: జడ్చర్లలోని నిమ్మబావిగడ్డ ప్రాంతంలో ఉన్న వంశీ సీబీసీసీ ఆసుపత్రిలో ఉచితంగా ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్ సేవలు అందిస్తున్నామని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ బుచ్చారెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఆర్థోపెడిక్, డయాలసిస్, ప్రసూతి, జనరల్ సర్జరీలు తదితర వాటికి ఉచిత వైద్యసేవలు అందించనున్నట్లు వివరించారు. సమావేశంలో డాక్టర్ లక్ష్మీకాంత్, ప్రవీణ్‌కుమార్, బైటన్ తదితరులున్నారు.

వినాయక నిమజ్జన ఉత్సవ నూతన కమిటీ ఎన్నిక

జడ్చర్లఅర్బన్: జడ్చర్ల వినాయక నిమజ్జన ఉత్సవ కమిటీని శనివారం పట్టణంలోని వాసవీకన్యకపరమేశ్వరి దేవాలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎడ్లశ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శులుగా సంతోషచారి, ప్రధానకార్యదర్శిగా సురేందర్, సహకార్యదర్శిగా నరేశ్‌ను ఎన్నుకున్నారు.

జాతీయ రహదారిపై పోలీసుల తనిఖీలు

బాలానగర్: మండల కేంద్రంలో జాతీయ రహదారిపై స్థానిక పోలీసులు ఏఎస్సై గోపాల్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్న వివిధ వాహనాలను తనిఖీ చేశారు. డీసీఎంలు, మ్యాక్స్‌క్యాబ్‌లలో తరలిస్తున్న పశువులను తనిఖీ చేశారు. అన్నిరకాల అనుమతి పత్రాలు ఉన్నాయా?, లేదా అని సరిచూసుకొని వాహనాలను వదులుతున్నారు.

బూర్గుపల్లి పెద్దతండాలో రెండు ఆవులు మృతి

జడ్చర్ల: మండలంలోని బూర్గుపల్లి గ్రామపంచాయతీలోని పెద్దతండాలో శుక్రవారం మేఘ్యానాయక్‌కు చెందిన రెండు ఆవులు మృతి చెందాయి. ఆవులు గాలికుంటు వ్యాధి సోకి మృతిచెంది ఉంటాయన్న అనుమానాన్ని రైతు వ్యక్తం చేశాడు. ఘటనా స్థలానికి మండల వెటర్నరీ అధికారి డాక్టర్ సుప్రియ చేరుకుని, మృతిచెందిన ఆవులకు పోస్టుమార్టం నిర్వహించి, సేకరించిన పేగులు, లివర్, గుండె, కిడ్నీలను జిల్లా కేంద్రంలోని ఏడీడీఎల్ ల్యాబ్‌కు పంపించినట్లు ఆమె తెలిపారు.

దివ్యాంగుడికి ట్రై సైకిల్ పంపిణీ

జడ్చర్లఅర్బన్: గణేష్ ఉత్సవాలలో భాగంగా పట్టణానికి చెందిన 80 సంవత్సరాల వృద్ధుడు ఖాన్‌సాహెబ్‌కు లయన్స్‌క్లబ్ ఆఫ్ జడ్చర్ల ఆధ్వర్యంలో ఉచితంగా ట్రైసైకిల్‌ను పంపిణీ చేశారు. టీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాద్మిశివకుమార్ చేతుల మీదుగా ట్రైసైకిల్‌ను అందించారు. అంతకుముందు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 150 మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు విశ్వనాథం, చిత్తనూరిఈశ్వర్, పొగాకుప్రవీణ్, దత్తుకుమార్, పెంటయ్య, రవిశంకర్, ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్, రవీందర్, మనోహర్, కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై కళాజాత

రాజాపూర్: మండలంలోని మల్లెపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సోమ్లాతండాలో శనివారం ఆరోగ్య పరిశుభ్రతపై జిల్లా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. కళాకారులు తమ ఆటపాటలతో ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాజాత బృందం రవిశంకర్, కేశవులు, శాంత, సుగుణ, కృష్ణయ్య, గ్రామ పాఠశాల హెచ్ఎం గోపీకాంత్ , గ్రామస్థులు, తండావాసులు పాల్గొన్నారు.

కొలువుదీరిన ఏకదంతుడు

● భక్తిశ్రద్ధలతో చవితి వేడుకలు ● పోటాపోటీగా మండపాల ఏర్పాటు



జడ్చర్లలోని విద్యానగర్‌కాలనీలో గణేశుడికి పూజలు నిర్వహిస్తున్న కాలనీవాసులు

రాజాపూర్: వినాయకచవితి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంతో పాటు, పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపాల్లో గణనాథులను ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో పోటాపోటీగా వినాయక మండపాలను ఏర్పాటు చేశారు.

బాలానగర్‌లో: మండల కేంద్రంతో పాటు, పరిధిలోని గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను శుక్రవారం ఆయా గ్రామాల ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో గణేష్ విగ్రహాలను నెలకొల్పి మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తి పాటలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవాబ్‌పేటలో: మండలంలో వినాయక విగ్రహాలు శుక్రవారం భక్తుల ప్రత్యేక పూజలచే కొలువుదీరాయి. వాడవాడల్లో కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీగా విగ్రహాలు నెలకొల్పి మండపాల వద్ద ఆకర్షణగా ప్రత్యేక లైటింగ్‌ను ఏర్పాటుచేశారు. శుక్రవారం రాత్రి నుంచి వినాయక విగ్రహాలు భక్తుల చేత ప్రత్యేక పూజలు అందుకుంటున్నాయి. మండప నిర్వాహకులు పోలీసు నిబంధనలు పాటించాలని ఏఎస్సై రాంచంద్రారెడ్డి సూచించారు.

జడ్చర్లలో: గణేష్ ఉత్సవాలను పట్టణంలో ఘనంగా జరుపుకుంటున్నారు. పట్టణంతో పాటు, మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకుడి ప్రతిమను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని బాబీస్ట్రీట్, నటరాజ్‌స్ట్రీట్, రామమందిరం, వాల్మీకీనగర్, గౌరిశంకర్‌కాలనీ తదితర ప్రాంతాల్లో వివిధ అవతారాల్లో ఉన్న గణేశుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు.

మిడ్జిల్‌లో: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామాలతో పాటు, ఆలయాల సముదాయాలు, వీధుల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



బాలానగర్‌లో వినాయకుడి వద్ద పూజలు నిర్వహిస్తున్న చిన్నారులు

మదర్ థెరిస్సా జయంతి

మరికల్ : మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి శనివారం ఎంపీపీ శశికళ, సర్పంచ్ లక్ష్మీరామస్వామి, ఎంపీటీసీ సౌభాగ్యలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు చాకలి బుచ్చన్న, తిరుపతయ్య, సాలే కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : స్థానిక రాయల్ మదర్ థెరిస్సా సొసైటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే సొసైటీ మూడో వార్షికోత్సవం సందర్భంగా స్థానిక మార్కెట్ లైన్, ఠాగూర్, మద్రస్ పాఠశాలల్లో మిఠాయిలు, ఏరియా ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూసుఫ్ తాజ్, అర్షిద్, అరుణ్, తఖీ, హనీఫ్, ఇజాజ్ ఉన్నారు.

రేపటి నుంచి మండల స్థాయి ఆటల పోటీలు

ధన్వాడ : ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 28, 29 తేదీల్లో మండల స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ నాయకుడు ఆర్.చంద్రయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ జడ్పీహెచ్ఎస్‌లో వినాయకచవితి సందర్భంగా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో బాలకిష్టప్ప, వెంకట్రాములుగౌడ్, నర్సింహ, చెన్నప్పగౌడ్, కావలి వెంకటేశ్, ఇస్మాయిల్, కనకప్ప, చంద్రప్ప, రఘు, సలీం తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్, వాలీబాల్ పోటీలు..

నారాయణపేట టౌన్ : వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక మినీ స్టేడియంలో క్రికెట్, వాలీబాల్ పోటీలను కాంగ్రెస్ నేత సరాఫ్ కృష్ణ, పుర వైస్‌చైర్మన్ నందు నామాజీ, టీఆర్ఎస్ నాయకుడు రాజవర్ధన్ రెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో గందె చంద్రకాంత్, బోయ లక్ష్మణ్, గోపాల్‌యాదవ్, సరాఫ్ నాగరాజు, ప్రతాప్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఓంప్రకాష్, వినయ్‌మిత్ర, వినోద్, కెంచె నారాయణ, రాములురామయ్య, రమణ, రమేష్, నర్సిములు, అనంతసేన, అంజనేయులు, ఈదప్ప, నాగేష్, రఘువీర్, యాసీన్, జాకీర్ పాల్గొన్నారు.

'ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి'

కోయిల్‌కొండ రూరల్ : కోయిలకొండ మండలంలో ఏర్పాటు చేసుకున్న గణేష్ మంటపాల నిర్వాహకులు ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్వాహకులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మరికల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక మంటపాల నిర్వాహకులతో స్థానిక పీఎస్‌లో సీఐ సోమనాథం శాంతి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అఖిలపక్షం నాయకులు ఉన్నారు.

కొండారెడ్డిపల్లి చెరువును పరిశీలించిన సీఐ

నారాయణపేట టౌన్ : గణేష్ నిమజ్జనం సందర్భంగా పేట కొండారెడ్డిపల్లి చెరువును శనివారం సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రభాకర్‌వర్ధన్, రఘురామయ్యగౌడ్, సిద్రామప్ప, బోయ లక్ష్మణ్, వెంకటయ్య, పాండు, నర్సింహ తదితరులు పరిశీలించారు.

టేకు మొక్కల వేర్లు పంపిణీ

మరికల్ : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఎంపీపీ శశికళ, సర్పంచ్ లక్ష్మీరామస్వామిలు ప్రజలకు టేకు మొక్కల వేర్లను పంపిణీ చేశారు. వ్యవసాయ కార్యాలయంలో ఏడీ సక్రూనాయక్ ఆధ్వర్యంలో రైతులకు టేకుమొక్కల వేర్లను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏఓ శ్రీకాంత్, ప్రదీప్‌కుమార్, నరేష్, రామస్వామి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బోరు మోటారు బిగింపు

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ పంచాయతీ ఆవరణలో వేసిన బోరుకు శుక్రవారం మోటారును సర్పంచ్ అనసూయ ఆధ్వర్యంలో బిగించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వేపూరి రాములు, యాదగిరి, మాజీ సర్పంచ్ వెంకట్రాములుగౌడ్, కొంగరి రాములు, రాజు, మల్లప్ప, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బల్‌రాం జయంతి

నారాయణపేట టౌన్ : బల్‌రాం జయంతి సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి చైర్మన్ బండి వేణుగోపాల్ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణ, వెంకట్‌రెడ్డి, చరణ్, శీను, మక్బుల్ అహ్మద్, మల్లు యాదవ్, రఘు, గోపి, రాకేష్, గోపాల్‌రెడ్డి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో డీఎంకు వినతి

నారాయణపేట టౌన్ : డివిజన్ లోని పలు మండలాలకు విద్యార్థుల పాఠశాల, కళాశాల సమయ వేళల్లో బస్సులను నడిపించాలని ఎన్ఎస్‌యూఐ నాయకులు ఫయాజ్ అహ్మద్, ఖురేషీ, హన్సేన్, సురేష్, ఫజీల్, నిసార్‌లు శనివారం ఎస్‌టీఐకు వినతిపత్రం ఇచ్చారు.

'పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలి'

దామరగిద్ద : పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవుకు సంబంధించి శనివారం స్థానిక ఎమ్మార్సీ, తహసీల్దార్ కార్యాలయాల ముందు ఉపాధ్యాయ సంఘాల నాయకులు వేర్వేరుగా వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.

కోయిలకొండ రూరల్ : సెప్టెంబర్ 1న పింఛన్ విద్రోహ దినంగా ప్రకటించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కాదరయ్య అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.

కొలువుదీరిన గణనాథులు

- భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాపనలు, ప్రత్యేక పూజలు

నారాయణపేట : గణపతి బొప్పా మోరియా.. జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై.. అంటూ పురవీధుల గుండా గణనాథుల విగ్రహాలను ఊరేగిస్తూ వినాయకచవితి పర్వదినమైన శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య ఆయా మంటపాల్లో ప్రతిష్ఠించారు. స్థానిక నగరేశ్వరస్వామి దేవాలయం నుంచి ఊరేగింపు చేపట్టారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వాహకులు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు.

నారాయణపేట టౌన్ / రూరల్ : స్థానిక పరిమళాపూర్ వీధిలో కీ.శ.ధనుంజయ అన్నప్ప దీక్షిత్ నివాసంలో నిమజ్జనం ఎరుగని వినాయకుడిని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, కమిషనర్ సురేష్, బీజేపీ నాయకులు నాగురావు నామాజీ, రతంగ్‌పాండురెడ్డి, ప్రభాకర్‌వర్ధన్, రఘురామయ్యగౌడ్, సిద్రామప్ప, మహిపాల్‌రెడ్డి, కాకర్ల భీమయ్యతో పాటు కౌన్సిలర్లు, భక్తులు దర్శించుకున్నారు. స్థానిక న్యూజెండా కట్ట, 4వ వార్డులోని మంటపాల వద్ద భగత్ సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.

● మండలంలోని వివిధ గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

ధన్వాడ : మండల కేంద్రంలోని బస్టాండ్, ఆపస్‌పల్లి, మారుతినగర్, కంచుకోట వీధి, బీసీ కాలనీ, పద్మానగర్, నాయిబ్రాహ్మణ వీధి, కుర్వగేరి, ఎన్టీఆర్ కాలనీ, బ్రహ్మణవాడి, శ్రీరాంనగర్, సంత బజార్, లక్ష్మీగడ్డ ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. ధన్వాడ సింగిల్ విండోతో పాటు రాంకిష్టాయిపల్లిలో విండో అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, సీఈఓ వెంకట్రాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధన్వాడ ఎస్టీఆర్ కాలనీలో 15 ఫీట్లు, కంచుకోట వీధిలో 12 ఫీట్ల ప్రతిమలను ఏర్పాటు చేశారు. బస్టాండ్ వద్ద వినూత్న యంగ్‌స్టర్స్ వారు చిరుధాన్యాలతో విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆయా కార్యక్రమాల్లో బోర్డ చందు, శివాజీ, తిమ్మారెడ్డి, విమలమ్మ, చింతకాయల సత్యనారాయణ, చంద్రకళ, చిట్టెం మాధవ్‌రెడ్డి, రాంచంద్రయ్య, ఇందిరమ్మ, మల్లయ్య, రాజేశ్వరి, రహమాన్ ఖాన్ పాల్గొన్నారు.

మరికల్ : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘాలు, భక్తుల ఆధ్వర్యంలో వాడవాడలో గణపతి ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరికల్‌లోని గొల్లగేరిలో కాంగ్రెస్ నాయకుడు రెడ్డిగారి రవీందర్‌రెడ్డి పూజలు చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, యూత్ కమిటీ సభ్యులు ఉన్నారు.

దామరగిద్ద : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణనాథుల ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలందించారు. కాన్ కుర్తిలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆయా కార్యక్రమాల్లో రాజేందర్‌రెడ్డి, సురేష్, భీంరెడ్డి, అనిల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పేటలో నిమజ్జనం ఎరుగని వినాయకుడికి పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు



హోమంలో పాల్గొన్న దంపతులు



మరికల్‌లో పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



దామరగిద్దలో పూజల్లో పాల్గొన్న చిన్నారులు

చిట్టెం నర్సిరెడ్డికి ఘన నివాళి

నారాయణపేట టౌన్ : దివంగత మక్తల్ ఎమ్మెల్యే, స్వాతంత్ర సమరయోధుడు చిట్టెం నర్సిరెడ్డి 91వ జయంతి ఉత్సవాలను ఎస్ఎల్‌డీసీలో, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. ఎస్ఎల్‌డీసీలో నర్సిరెడ్డి చిత్రపటానికి ప్రిన్సిపాల్ రజితసింహారెడ్డి పూజలు చేశారు. పేట సత్యనారాయణ చౌరస్తాలో నర్సిరెడ్డి విగ్రహానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సుధాకర్‌రెడ్డి, గందె రవికాంత్, మధుసూదన్ రెడ్డి, కృపాకర్‌రెడ్డి, రవికుమార్, కృష్ణ, మూర్తి, సుదర్శన్ గౌడ్, విజయలక్ష్మి, శ్రీనివాస్, లక్ష్మాచారీ, జయపాల్‌రెడ్డి, డా.ఉమాదేవి, సత్యాభాస్కర్ రెడ్డి, రంగారెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ : స్థానిక బస్టాండ్ వద్దనున్న చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి ఏపీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టెం మాధవ్‌రెడ్డి, సర్పంచ్ ఇందిరమ్మ, బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు టేలర్ శ్రీనివాస్‌గౌడ్‌లు నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారాయణ గౌడ్, గురునాథ్‌రెడ్డి, జాజిమి వీరభద్రప్ప, రహమాన్ ఖాన్, శివారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్ రహమాన్, చంద్రశేఖర్, సోహెల్ అహ్మద్, నరేందర్‌గౌడ్, లక్ష్మయ్యగౌడ్, చంద్రయ్య, షాకీర్ హుస్సేన్, చిట్టెం పరివార్ సభ్యులు పాల్గొన్నారు.



ధన్వాడలో నర్సిరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	జయ జానకీ నాయక
మహేశ్వరి	నక్షత్రం
బాబా 70 ఎంఎం	ఫిదా
బాబా 35 ఎంఎం	ఇదేం దెయ్యం

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.30,100
కిలో వెండి	రూ.40,300

రైతులను పట్టించుకోని సర్కారు : కాంగ్రెస్



ఎండిన పంటను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మరికల్ : కోయిల్‌సాగర్ ఆయకట్టు కింద వరి సాగు చేసిన రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నాయకుడు రెడ్డిగారి రవీందర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని తీలేర్‌లో కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాన్ని, పంప్‌హౌజ్‌ను, పంట పొలాలను ఆయన సందర్శించి మాట్లాడారు. నీరు లేక పంటలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గొల్ల కృష్ణయ్య, సుధాకర్‌రెడ్డి, జయసింహారెడ్డి, మాసన్న, బాలకిష్టి, గోవర్ధన్ గౌడ్, వెంకట్రాములు, రాజు, నరహరి, కృష్ణన్న, తిర్మలయ్య తదితరులున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhrajyothy

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా..
మాకు ఉప్పందించండి..

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690

28న క్రీడా పోటీలు

భూత్పూర్: ఆగస్టు 28న మండల కేంద్రంలోని జిల్లా పరిషతX ఆవరణలో అండర్- 14, అండర్ -17 బాలబాలికల కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల హైయ్యర్ తరగతుల విద్యార్థులకు ఈ పోటీల్లో పాల్గొనే అర్హత ఉంటుందని పేర్కొన్నారు.

వర్క్‌షాప్‌లు ఉపయోగకరం

భూత్పూర్: విద్యార్థులకు బోధించడానికి వర్క్‌షాప్‌లు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని జెడ్పీహెచ్X ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషతX పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతి మేరకు ఫిజికల్‌సైనX్స ఫోరం ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశX రాష్ట్రం, కర్నూల్ జిల్లాకు చెందిన ఫిజికల్‌సైనX్స నిపుణుడు భరతX హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు భౌతికశాస్త్రంపై, కాంతి, విద్యుతX , విద్యుతX అయస్కాంతాలకు సంబంధించి కృత్యాలను ఏవిధంగా చేయాలి. విద్యార్థులకు సులభంగా ఎలా బోధించాలి అనే అంశాలను ప్రాక్టికల్స్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా ఫిజికల్ సైనX్స ఫోరం అధ్యక్షుడు శరతX కృష్ణ, జనరల్ సెక్రెటరీ ఆనంద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోనమెత్తిన శాఖాపూర్

అడ్డాకుల: మండలంలోని శాఖాపూర్ గ్రామంలో శుక్రవారం బోనాల పండుగగా వైభవంగా నిర్వహించారు. స్థానిక ఊరచెరువు కట్టపై వెలిసిన పోచమ్మకు బోనాలతో నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచX కల్పన, ఉపసర్పంచX బాలయ్యయాదవ్, వీఆర్ఓ కిరణ్, మహిళలు, గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన యువకులు

భూత్పూర్: మండలంలోని తాటిపర్తి గ్రామానికి చెందిన యువకులు టీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ ఇంట్లో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశానికి దేవరకద్ర నియోజకవర్గ ఇనX చార్జి డోకూర్ పవనX కుమార్‌రెడ్డి సమక్షంలో యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డి.ఫసీయొద్దీనX , సీనియర్ నాయకుడు గోవర్ధనX గౌడ్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఏర్పాటు



ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గం

చిన్నచింతకుంట: మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్సీ బిల్డింగ్‌లో శనివారం మండల పీఆర్‌టీయూపీఎస్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు అనంతరెడ్డి అధ్యత వహించగా జిల్లా అధ్యక్షుడురఘురాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నారాయణగౌడ్‌లు హాజరయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికచేశారు. మండలాధ్యక్షునిగా సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షునిగా నజీర్‌అహ్మద్, మహిళా ఉపాధ్యక్షునిగా రేణుకాబాయి, మహిళ కార్యదర్శిగా మంజుల దేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అడ్డాకులలో మోస్తారు వర్షం


అడ్డాకులలో కురుస్తున్న వర్షం

అడ్డాకుల: అడ్డాకుల మండలంలో శనివారం సాయంత్రం ఓ మోస్తారు వర్షం కురిసింది. సాయంత్రం 5 గంటల నుంచి అర గంట సేపు వర్షం పడింది. గత రెండునెలలుగా మెట్ట పంటలకు సరైన వర్షం లేక రైతులు ఆందోలనకు గురయ్యారు. శనివారం కురిసిన వర్షంతో మెట్ట పంటలకు ఉపశమనం లభించింది.

లంబోదర - అదరహో...!

దండాలయా.. ఉండ్రాలయా... దయుంచయా..దేవా.. అంటూ నవరాత్రులు పూజించేందుకు బొజ్జ గణపయ్యను ప్రతిష్ఠించిన అద్భుత సందర్భం శుక్రవారం వాడవాడలా సాక్షాత్కరించింది.

దేవరకద్ర: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితిని పురస్కరించుకొని మండపాల్లో గణనాథులు కొలువుదీరారు. పట్టణ ప్రజలు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దీంతో మండపాల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. అదే విధంగా పేరూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈవీ గోపాల్, మార్కెట్ చైర్మెనX నర్సింహరెడ్డి, శ్రీకాంతX యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి,రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

అడ్డాకులలో...

మండలంలో వినాయక చవితి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శు క్రవారం ఉదయం నుంచే గ్రామాల్లో కోలాహలం మొదలైంది. వేద మంత్రోచ్ఛరణల మధ్య వినాయకుడిని ప్రతిష్ఠించారు. పూజలకు అవసరమైన పువ్వులు, పత్రాలు సేకరించి ఏకదంతుడిని అలంకరించి నైవేద్యాలు సమర్పించారు. శాఖాపూర్‌లో దేవాలయం ఆకారంలో నిర్మించిన మండపం చూపరులను ఆకట్టుకుంది.

భూత్పూర్‌లో...

మండలంలోని అన్ని గ్రామాల్లో గణపయ్య వేడుకలు ప్రారంభమయ్యాయి. దీంతో వాడవాడలా పండుగ వాతావరణం అలుముకుంది. మండల కేంద్రంలోని సంజీవరాయుని దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ గణపయ్యకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముసాపేటలో...

గణేష్ ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉత్సవాలు మిన్నంటాయి. యువకులు వినాయకుడి మండపాలను సుందరంగా అలంకరించి వివిధ ఆకృతులలో ఉన్న విగ్రహాలను ప్రతిష్ఠించారు.

చిన్నచింతకుంటలో...

మండలంలో శుక్రవారం చవితి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. చవితి సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. చాలా మంది సనాతన సాంప్రదాయ ప్రకారం ఇళ్లలోను మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పూజ అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే


భూత్పూర్ సంజీవరాయుని దేవాలయంలో


అడ్డాకులలో కొలువుతీరిన గణనాయకుడు

సాగు నీటి కోసం రేపు అఖిలపక్షం ధర్నా

దేవరకద్ర: దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో పంటలకు సాగు నీటిని అందించాలని టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపడుతున్నట్లు మాజీఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇనX చార్జి పవనX కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పాలమూరు జిల్లా రైతులకు సాగునీటిపై అన్యాయం జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్, టీడీపీ మండలాధ్యక్షుడు ఆదిహన్మంతురెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, గోవర్ధనX , ఆంజనేయులు, అంజద్‌అలీ, కృష్ణయ్య, చందుగౌడ్, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

'పాత పెన్షనX విధానం అమలు చేయాలి'

భూత్పూర్: రెవెన్యూ శాఖలో పని చేస్తున్న ఉద్యోగస్థులందరికీ ప్రభుత్వం పాత పెన్షనX విధానాన్ని అమలు పర్చాలని కోరుతూ శనివారం భూత్పూర్ తహసీల్దార్ జ్యోతికి మండల వీఆర్‌ఓల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వీఆర్‌ఓల సంఘం అధ్యక్షుడు హన్మంతు మాట్లాడుతూ సెప్టెంబర 1వ తేది నుంచి ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు సామూహిక సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు సబిత, అంజయ్య, వెంకట్‌రెడ్డి, లోకేశ్వరి, అజీమొద్దీనX తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం అందిస్తున్న వీఆర్‌ఓలు

యువత చేతిలోనే దేశ భవిష్యతX

చిన్నచింతకుంట: యువత చేతిలోనే దేశ భవిష్యతX ఉందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ లక్ష్మీకాంతX రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ముచ్చింతల గ్రామంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధిలో యువత పాత్ర అనే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో యువత ఎంతో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. యువత తలుచుకుంటే ఏదైనా మార్చే సత్తా ఉందని కుల మత, రాజకీయాలకు అంతీతంగా కలిసి కట్టుగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచX హర్షవర్ధనX రెడ్డి, ఏపీఓ నవీనX , మురళీధర్‌యాదవ్, కావలి వేణు, భద్రాద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీజేపీ సమావేశం

చిన్నచింతకుంట: మండలంలోని తిర్మాలాపూర్ గ్రామంలో ఆదివారం బీజేపీ మండల సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నంబిరాజు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కుర్వ రమేష్; మైనార్టీ నాయకులు నబీ, దళితమోర్చ నాయకులు అంజన్న, మునిలుశనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నాయకులు ఆచారి, రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి హాజరవుతారన్నారు

మినీ ఇంటర్వ్యూ

శాంతి భద్రతలకు
ప్రజలు సహకరించాలి

● ఎస్సై అశోక్‌కుమార్



దేవరకద్ర: మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం తప్పనిసరి అని ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు.

మండలంలో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

గ్రామాల్లో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు అన్ని గ్రామాల్లో పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం.

గ్రామానికి ఒక పోలీస్‌ను ఏర్పాటు చేశారు కదా.. ఎలాంటి మార్పులు వచ్చాయి?

గ్రామానికి ఒక పోలీస్‌ను ఏర్పాటు చేసిన తరువాత గ్రామాల్లో కేసుల సంఖ్య భారీగా తగ్గింది.

మండలంలో లైసెనX్స లేని వాహనాలు నడుపుతున్నారు కదా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎవరైనా లైసెనX్స లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. 18 సంవత్సరాలు ఉండి లైసెనX్స ఉంటేనే వాహనాలు నడపాలి.

మండలంలో బెల్టుషాప్‌ల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోబుతున్నారు?

మండలంలో అన్ని గ్రామాల్లో బెల్టుషాప్‌లను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సాయంత్రం మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. ఎక్కడైన అనుమతి లేకుండా మద్యం అమ్మితే వారిపై చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అడ్డాకుల: మండలంలోని తిమ్మాయపల్లి తండాకు చెందిన హర్యానాయక్ ఐదురోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇనX చార్జి డోకూర్ పవనX కుమార్‌రెడ్డి తండాకు వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బాలనర్సింహులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండా జగదీశ్వర్, నాయకులు నాగిరెడ్డి, సురేందర్‌రెడ్డి, సర్పంచX లు హన్మంతునాయక్, హన్మంతునాయక్, రఘు, కిషనX , తదితరులున్నారు.

సినిమా గైడ్



రాఘవేంద్ర : లై

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	30	కాకరకాయ	40
టమాట	40	చౌవులకాయ	30
వంకాయ	40	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

ఆంధ్రజ్యోతి
8
మక్తల్
మహబూబ్‌నగర్ ♦ ఆదివారం 27 ఆగస్టు 2017
మక్తల్ । ఊట్కూరు । నర్వ । మాగనూరు । కృష్ణ । కోస్గి । మద్దూరు



కోస్గి మున్నూర్‌వీధిలో ప్రతిష్ఠించిన బొజ్జ గణపయ్య



మక్తల్‌లో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో గణేశుడి ప్రతిమలతో ఊరేగింపు నిర్వహిస్తున్న సభ్యులు, భక్తులు



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై విజయ్‌కుమార్

శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

- ఎస్సై విజయ్‌కుమార్

ఊట్కూర్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినాయకచవితి సందర్భంగా శాంతి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎస్సై విజయ్‌కుమార్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ఇతరులకు ఇబ్బందికల్గకుండా శాంతియుతంగా జరుపుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు. ఊరేగింపులో అధిక సమయం తీసుకోవద్దని సూచించారు. డీజేలను వాడకుండా, శబ్ధకాలుష్యం లేకుండా జరుపుకోవాలన్నారు. అనంతరం జడ్పీటీసీ సూర్యప్రకాశ్ రెడ్డి, తహసీల్దార్ తిరుపతయ్యలు మాట్లాడారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, ఎంపీటీసీలు గోవిందప్ప, జయదేవ్, మాజీ జడ్పీటీసీ అరవింద్‌కుమార్, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, వెంకటేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కృష్ణ: ఎద్దులు పొడిచి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందిన గుడెబల్లూర్ వాసి పంతగి ఆంజనేయ కుటుంబీకులను ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి శనివారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి పార్టీతో పాటు, ప్రభుత్వం నుంచి ఆదుకుంటామని, గ్రామంలో ఆయా ఉద్యోగం కల్పించి ఆదుకుంటానని ఆయన వారికి హామీనిచ్చారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, వైస్ చైర్మన్ శివప్ప, జడ్పీటీసీ సరిత, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడ తదితరులున్నారు.

ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి

మక్తల్: మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, జోన్ చైర్మన్ బి.రాము, సభ్యులు అక్కల సత్యనారాయణ, బోయరవి, కోళ్ల వెంకటేష్, రమేష్‌రావు, నాగరాజు, కట్టా వెంకటేష్, చంద్రశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి'

మక్తల్: సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘుపాల్ పిలుపునిచ్చారు. సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష వైఖరిని నిరసిస్తు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు ఉపాధ్యాయులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నాగరాజు, వెంకటస్వామి, సృజన్ కుమార్, మహేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓకు ఉపాధ్యాయుల వినతి

మాగనూర్: పాతపెన్షన్ స్కీంను అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న జరిగే సామూహిక సెలవుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ శనివారం ఎంఈఓ గోపాల్‌రాజ్‌కు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బాలస్వామి, నాగరాజు, నరేందర్, రామకృష్ణ, నాగరాజు, సాగర్ తదితరులున్నారు.

స్పోర్ట్స్ అకాడమీకి ఎంపికైన కేజీబీవీ విద్యార్థులు

ఊట్కూర్: మండలంలోని పులిమామిడి గ్రామంలో గల కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు స్పోర్ట్స్ అకాడమీకి ఎంపికయ్యారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన ఎంపికలో పులిమామిడి కేజీబీవీ విద్యార్థులు వాలీబాల్‌లో కె.నందిని, రేణుక, తులసి, హ్యాండ్‌బాల్‌లో నవిత, శిరీష, రాధిక, బాస్కెట్‌బాల్‌లో లావణ్య, వాణి, ఎం.భవానీ, ఖోఖోలో లక్ష్మి, అంకిత, కబడ్డీలో భాగ్యలు ఎంపికైనట్లు కేజీబీవీ ఎస్ఓ లక్ష్మి, పీఈటీ సౌమ్యలు తెలిపారు. విద్యార్థులు 10వ తరగతి వరకు స్పోర్ట్స్ అకాడమీలో ఉండి విద్యాభ్యాసం పూర్తి చేస్తారని వారు తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

- భక్తిశ్రద్ధలతో చవితి వేడుకలు
- పోటాపోటీగా మండపాల ఏర్పాటు
- మక్తల్‌లో వీహెచ్ పీ శోభాయాత్ర

కొలువుదీరిన గణనాథులు

మక్తల్: పట్టణంలో వినాయకచవితి సందర్భంగా ఆయా వాడలలో గణనాథులను మండపాల్లో శుక్రవారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా వీహెచ్ పీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో వినాయకులతో శోభాయాత్ర నిర్వహించారు. ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలను సాంప్రదాయబద్దంగా ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు వీహెచ్ పీ ఆధ్వర్యంలో స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో తిలక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. మొదటిసారిగా మహారాష్ట్రలో వినాయక ఉత్సవాలను బాలగంగాధర్ తిలక్ ప్రారంభించారని వీహెచ్ పీ జిల్లా కార్యదర్శి భీంరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రముఖులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మాగనూర్‌లో: మండలంలోని ఆయా గ్రామాల్లో, వాడవాడల్లోని మండపాల్లో శుక్రవారం కొలువుదీరిన గణనాథులను శనివారం ఆయా గ్రామ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామికి పంచామృత అభిషేకం, మహా మంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు పూలావతి, మహాలక్ష్మీ, మహేశ్వరమ్మ, ఊసెనప్ప, ఉపసర్పంచ్ రాధా రమేష్‌గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మారెప్ప, అశోక్‌గౌడ్, రాము, నవీన్ కుమార్, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కృష్ణలో : మండల కేంద్రంతో పాటు, హిందూపూర్, తంగిడిగి, కున్షి, గుడెబల్లూర్, చేగుంట తదితర గ్రామాల్లో వినాయక ఉత్సవ కమిటీలు గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామ సర్పంచులు, యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నర్వలో : మండల కేంద్రంతో పాటు, పాతర్‌చేడ్, ఉందెకోడ్, లంకాల, రాయ్‌కోడ్, యాంకే, పెద్దకడ్మూర్, కల్వాల్, కన్మనూర్ తదితర గ్రామాల్లో వినాయకచవితి సందర్భంగా బొజ్జ గణపయ్యలను ప్రత్యేక మండపాలతో పాటు, ఆయా దేవాలయాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, యువత ప్రతిష్ఠించారు. స్థానిక రామాలయం వద్ద ఆర్యన్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముంబాయి గణపతికి ప్రత్యేక అలంకరణల మధ్య పూజలు నిర్వహించారు. ఈ వినాయకుడిని చూసేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమాల్లో ఆర్యన్ గ్రూప్ యువకులు దండుఅజయ్, రామాంజి, శేఖర్, శ్రీనివాస్, నర్సింహాతో పాటు, యువకులు, భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా బస్టాండ్ వద్ద అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడిని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు పెద్దింటి ఆంజనేయులు, రాము, నర్సింహ, భక్తులు పాల్గొన్నారు.

కోస్గిలో: కోస్గితో పాటు, పరిధిలోని అన్ని గ్రామాల్లో చవితి సందర్భంగా గణనాథులను ప్రతిష్ఠించారు. మండపాలను సుందరంగా ముస్తాబు చేసి వివిధ రూపాల్లో గణనాథులను ప్రతిష్ఠించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు పట్టణంలోని వేద పాఠశాల, టీఆర్ఎస్ నాయకులు ఓంప్రకాశ్, మోహన్‌లు మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. మండలంలో దాదాపు 200కిపైగా వినాయకులను ప్రతిష్ఠించారు.

ఊట్కూర్‌లో: మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాల్లో చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన మండపాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊట్కూర్‌లో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎస్సై విజయ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ అరవింద్‌కుమార్, సింగిల్‌విండో అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఎంపీటీసీ గోవిందప్ప, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, శివరామరాజు, మోహన్ రెడ్డి, షబ్బు, అశోక్‌గౌడ్, సమృద్ధి, శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మక్తల్‌లో కొలువుదీరిన వినాయకుడి వద్ద యువకుల పూజలు



నర్వ రాంమందిర్ వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడికి పూజలు చేస్తున్న దృశ్యం



ఊట్కూర్‌లో కొలువుదీరిన వినాయకుడి వద్ద భక్తుల పూజలు

ఘనంగా చిట్టెం నర్సిరెడ్డి జయంతి



కృష్ణలో నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి

కృష్ణ: దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి జయంతిని శనివారం కృష్ణ మండలం టైరోడ్డు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పూలమాలలు వేసి, ఘనంగా నివాళ్లు అర్పించారు. తన తండ్రి వేసిన అభివృద్ధి బాటలో నడుస్తు నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నర్సిరెడ్డి చేసిన సేవలు మరువ లేనివని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, వైస్ చైర్మన్ శివప్ప, జడ్పీటీసీ సరిత, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడ, ఎల్లారెడ్డి, మౌనేష్, నాయకులు మధుసూదన్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాజప్పగౌడ్, విజయ్‌గౌడ్, అబ్దుల్‌ఖాదర్ , శివశంకర్, సంతోష్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో : మండల కేంద్రంతో పాటు, కొల్లూర్ గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు దివంగత చిట్టెం నర్సిరెడ్డి జయంతిని జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో నర్సిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం స్థానిక అంగన్ వాడీ కేంద్రంతో పాటు, కొల్లూర్ గ్రామంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ అరవింద్‌కుమార్, సింగిల్‌విండో అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఎంపీటీసీ గోవిందప్ప, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, శివరామరాజు, మోహన్ రెడ్డి, షబ్బు, అశోక్‌గౌడ్, సమృద్ధి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో: దివంగత మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి జయంతి సందర్భంగా శనివారం స్థానికంగా అంబేద్కర్ చౌరస్తాలో చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. జయంతి సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆట పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, టీఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, కావలి శ్రీహరి, రహీం పటేల్, చిన్న హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురి మృతి

- **వనపర్తి జిల్లాలో నలుగురు**
- **మహబూబ్‌నగర్ జిల్లాలో ఒకరు**
- **గద్వాల జిల్లాలో మరొకరు..**
- **కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు**

మరికల్: మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ మండలంలోని కన్మనూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ (34) శుక్రవారం విద్యుదా ఘాతంతో మృతిచెందాడు. ఉదయం 6గంటల ప్రాంతం లో కుళాయిని నీటిని పట్టుకునేందుకు మోటార్‌ను బిగించి స్టార్ట్ చేయగా వైరుకు అర్త్ రావడంతో షాక్‌నకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ఈయన తల్లి వెంకటమ్మ ఇప్పటికే పక్షవాతంతో మంచానపడగా తండ్రి వెంకటయ్య గౌడ్ గుండె సర్జరీ చేయించుకొని చికిత్స పొందుతున్నాడు. మృతుడి భార్య లావణ్య గ్రామంలోని 9వ వార్డు సభ్యురాలు. భర్త మృతిని తట్టుకోలేని భార్య లావణ్యకు గుండెపోటుకు గురైంది. బంధువులు ఆమెను మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఐదేళ్లలోపు కుమారుడు ఉన్నారు. కుటుంబమంతా ఇతనిపైనే ఆధారపడి ఉంది. వీరి ఆలనాపాలన ఎవరు చూస్తారని స్థానికులు వాపోయారు.

గద్వాల జిల్లా మానవపాడు మండలంలో..

ఉండవల్లి : చెన్నిపాడు గ్రామానికి చెందిన జగ్గుల శ్రీనివాసులు(26) పోతులపాడు స్టేజీ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఇతను తన అక్కతో కలిసి మధ్యాహ్నం పురుగు మందు కొనుగోలు నిమిత్తం చౌరస్తావకు వచ్చాడు. తిరిగి గ్రామ చౌరస్తాకు వచ్చేందుకు గుర్తుతెలియని వ్యక్తిని ద్విచక్ర వాహనంపై ఎక్కాడు. మార్గమధ్యలో డీసీఎం వాహనాన్ని క్రాస్ చేయబోయి అదుపుతప్పి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో శ్రీనివాసులు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని పోలీసులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించిగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రమోహన్‌రావు తెలిపారు.

వినాయక చవితిరోజు అపశ్రుతి

వనపర్తి వ్యవసాయం: వినాయకుడి అలంకరణ కోసం జొన్న కంకులు, గరకను తీసుకొచ్చేందుకు శుక్రవారం జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు విద్యార్థులు పొలానికి వెళ్లి విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. పీర్లగుట్ట ప్రాంతానికి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న శ్రీకాంత్(18), పదవ తరగతి చదువుతున్న కిషోర్(16)లతో పాటు మరో యువకుడు వినాయకుని అలంకరణ కోసం జొన్న కంకులు తీసుకొచ్చేందుకు ఉదయం 10 గంటలకు సమీప గ్రామం శ్రీనివాసపురం శివారుకు ఆటోలో వెళ్లారు. ఆటోను డ్రైవర్‌తో పాటు రోడ్డుపక్కన నిలిపి వెళ్లారు. ముగ్గురు కలసి గరికను తీసుకువచ్చి ఆటోలో పెట్టా రు. జొన్న కంకులు తీసుకురావడం కోసం ఇద్దరు జొన్న పంట దగ్గరకు వెళ్లారు. మరో యువకుడు వెనకనే ఉండిపోయాడు. జొన్న పంటకు రైతు విద్యుత్ వైరు ఏర్పాటు చేసిన విషయం గమనించకుండా జొన్నకంకులు తెంపడానికి వెళ్లడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. ఎంతకీ రాకపోవడంతో వెనకనే ఉండిపోయిన యువకుడు జొన్నపంట దగ్గరకు వెళ్లి చూడగా ఇద్దరు పడిఉన్నారు. ఎంత పిలిచినా పలకక పోవడంతో అనుమానం వచ్చి తిరిగి వెళ్లి తమ మిత్రులకు, వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. వారు సంఘటనా స్థలానికి వచ్చి కరెంటు సరఫరాను నిలిపివేయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్యయాదవ్ సంఘటనా స్థలానికి చేరుకొని మృదేహలను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం కన్వీనర్ మెంటపల్లి పురుషోత్తం రెడ్డిలు సంఘటనా స్థలానికి వెళ్లి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల చొప్పున ఇచ్చారు. అనంతరం పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహలను ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు విద్యార్థుల తల్లులు లక్ష్మి, శాంతమ్మల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై మశ్చేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం బాధితుల ఇంటికి టీడీపీ పొలిట్‌బ్యూరో రావుల చంద్రశేఖరరెడ్డి వెళ్లారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు అందజేశారు.



సంఘటనా స్థలంలో నిరంజన్‌రెడ్డి

ట్రాక్టర్ బోల్తా..



మృతదేహన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

గోపాల్‌పేట:మండల కేంద్రంలోని దేవరగట్టు సమీపంలో శుక్రవారం రాత్రి ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. గద్వాల జిల్లా గట్టు మండలం మెన్‌దొడ్డికి చెందిన రాజు (35) వనపర్తి జిల్లా మెటుటపల్లిలోని రామన్న వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతని వెంట చెన్నూర్ వెనికితండాకు చెందిన గిరిజన మహిళ సునీత(25), జయమ్మలు కూలీ పనికి వెళ్లారు. రేవల్లి గ్రామానికి ట్రాక్టర్‌లో ఇటుకలను దించేసి రాత్రి 8 గంటల ప్రాంతంలో తిరిగి వస్తున్నారు. గోపాల్‌పేట దేవరగట్టు సమీపంలో జోరుగా వర్షం వచ్చింది. ఈ సమయంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోర్లా పడింది. ప్రమాదంలో డ్రైవర్‌రాజు టైరు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్‌లో కూర్చున్న సునీత ట్యాలీ కింద పడి మృతి చెందింది. జయమ్మకు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై సైదులుగౌడ్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాలను వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలు సునీతకు భర్త శంకర్, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

ఊపందుకున్న జల ఉద్యమం

- **నీటి ఘోషపై సర్వత్రా చర్చ**
- **నదీజలాలు, ప్రాజెక్టులు, పరిహారంలో అన్యాయం జరుగుతుందనే భావన**
- **పాలమూరును జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలనే డిమాండ్‌పై వినిపించని గళం**
- **రేపు నియోజకవర్గ కేంద్రంలో ధర్నాలకు సమాయత్తం**

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి: కృష్ణానది పరివాహక ప్రాంతం అధికంగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లాకు గత ప్రభుత్వాల హయాంలో ఆ జలాలను అందించడంలో జరిగిన లోపాన్ని సరిచేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సరైన కార్యాచరణ అమలు చేయడం లేదనే చర్చ జిల్లాలో కొనసాగుతోంది. సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుతో అప్పర్ కృష్ణా, భీమా ప్రాజెక్టులను జిల్లా కోల్పోయిందని, జూరాల మినహా సరైన ప్రాజెక్టు లేకపోవడంతో సారవంతమైన భూములు ఉన్నా, జిల్లా పొడవునా కృష్ణానది పారుతున్నా పంటలు పండక ఉపాధి కోసం వలసలు వెళ్లామని జనం అంటున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇదే అంశమై జిల్లాలో పోరాటం కొనసాగించిన ఇప్పటి ప్రభుత్వ, అప్పటి ఉద్యమ నేతలు తాజాగా వెళ్తున్న వైఖరిపై విమర్శలొస్తున్నాయి. స్వరాష్ట్రం సిద్ధించిన ఈ చారిత్రక సందర్భంలో ఈ పొరపాటును సరిచేయాల్సిన ప్రభుత్వం భిన్నవైఖరితో వెళ్తుందనే అభిప్రాయం స్థానికంగా నెలకొంది. ఈ నేపథ్యంలో కృష్ణా జలాల్లో పాలమూరుకు సింహభాగం కేటాయించాలనే డిమాండ్‌తో పాటు, పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని రెండుగా చేపట్టాలనే డిమాండు ఊపందుకుంది. తాజాగా పాలమూరు ఎత్తిపోతల పథకం నుంచి డిండికి నీటిని తరలించడంపైనా ఈ ప్రాంతంలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. గోదావరి ప్రాజెక్టుల విషయంలో మహారాష్ట్రతో ఒప్పందాలు చేసుకునేందుకు చొరవగా వ్యవహరించిన ప్రభుత్వం, అదే చొరవను కృష్ణాబేసిన్ ప్రాజెక్టులకు సంబంధించి కర్ణాటకతో ఒప్పందాలు చేసుకునేందుకు చూపెట్టలేకపోయిందనే అభిప్రాయం ఇక్కడ నెలకొంది. ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఇచ్చే పరిహారం విషయంలో కూడా పాలమూరు ప్రాంతానికి అన్యాయమే జరుగుతుందనే భావన నెలకొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భూములు కోల్పోతున్న వారికి ఎకరాకు రూ.12లక్షల వరకు ఇస్తున్న ప్రభుత్వం, పాలమూరుకు వచ్చేసరికి దాన్ని గరిష్టంగా రూ.6.50కు తగ్గించిందని, పాలమూరు పట్ల ఈవివక్ష ఎందుకని ప్రతిపక్షాలు ముక్తకంఠంతో నిలదీస్తున్నాయి.

జాతీయ ప్రాజెక్టు కోసం గళమెత్తండి

పాలమూరు-రంగారెడ్డి జిల్లాల్లో 10లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ పథకంగా చేపట్టాలనే డిమాండ్‌ని తెరమీదకు తేవడంలో జిల్లా నాయకత్వం సరైన గళాన్ని వినిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంతో పాటు, గత ఎన్నికల ప్రచార సమయంలో బీజేపీ జాతీయ నాయకురాలు సుష్మాస్వరాజ్ స్వయంగా ఈపథకాన్ని జాతీయ పథకంగా చేపడతామని హామీ ఇచ్చిన విషయాన్ని జల ఉద్యమం చేస్తున్న నాయకులు గుర్తు చేస్తున్నారు. కృష్ణా జలాల సాధనే ధ్యేయంగా జిల్లాలో ఉద్యమం సాగుతున్న నేపథ్యంలో తాజాగా పాలమూరు ఎత్తిపోతలను జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలనే చర్చ క్రమేపీ బలపడుతోంది. ప్రజల్లో నెలకొన్న ఆకాం క్షను బలంగా ముందుకు తీసుకెళ్లాల్సిన నాయకత్వం ఆదిశగా వ్యవ హరించడం లేదనే అభిప్రాయం వెల్లడవుతోంది. జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు గానీ, ఢిల్లీస్థాయిలో కీలక బాధ్యతల్లో ఉన్న ప్రతిపక్ష జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి గళం విప్పాలనే డిమాండ్ వస్తోంది.

28న ధర్నాలకు సమాయత్తం

జల ఉద్యమంలో భాగంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈనెల 28న పూర్వపు జిల్లా పరిధిలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాల్లో ధర్నాలను విజయవంతం చేసేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. కాంగ్రెస్, టీడీపీ, తెలంగాణ ఇంటి పార్టీ, సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీతో పాటు పాలమూరు అధ్యయన వేదిక, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ తదితర ప్రజాసంఘాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఎమ్మెల్యేలు డీకే అరుణ, జి.చిన్నారెడ్డి, చల్లా వంశీ చంద్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట దయాకర్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మల్లురవి, చిత్తరంజన్ దాస్, ఎర్మ కిష్టారెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, సి.ప్రతాప్‌రెడ్డి, జిల్లా పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు బక్కని నరసింహులు, ఒబేదుల్లా కొత్వాల్, రాములు, కె.రామకృష్ణ, కృష్ణ, ఎన్ పీ వెంకటేశ్ తదితరులు ధర్నాల్లో పాల్గొనున్నారు. ఈ ధర్నాల వేదికగా పాలమూరు జలఘోషను తెలంగాణ సమాజానికి చాటిచెప్పాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నారు.

నేడు మత్స్య సహకారం సంఘం సమావేశం

కొల్లాపూర్ రూరల్: సింగోటం గ్రామంలో ఆదివారం నియోజకవర్గ మత్స్య పారిశ్రమిక సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శుల సమావేశం నిర్వహిస్తున్నట్లు కొల్లాపూర్, సింగోటం పారిశ్రామిక సంఘం అధ్యక్షులు పిట్టల ఈదన్న, వాకిటి అంజనేయులు, పేబ్బేటీ కృష్ణయ్యలు తెలిపారు. శనివారం ఆర్అండ్బీ అతిథి గృహ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమస్యలపై చర్చిస్తామన్నారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్ : 9000101488
వ్యవసాయాధికారి: 7288894354
ఎంపీడీఓ: 8008377455
ట్రాన్స్కో ఏఈ: 9440813494
పంచాయతీ కమిషనర్ 9951524815
సీఐ: 9440795725
ఎస్ఐ: 9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

15ఏళ్ల పిల్లలందరికీ రుబెల్లా టీకా వేయాలి



కల్వకోల్ విద్యార్థులకు టీకాలు వుస్తున్న వైద్య సిబ్బంది

పెద్దకొత్తపల్లి: 9 నెలల నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలందరికీ రుబెల్లా టీకాలు వేయాలని మండల వైద్యురాలు మౌనిక తెలిపారు. శనివారం కల్వకోల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రూబెల్లా టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూబెల్లా వ్యాధి ప్రాణాంతకమైనది అని దాని నివారించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గువ్వల రాములు, సర్పంచX పేబ్బేటి విజేయుడు, ఉప సర్పంచX వెంకటస్వామి, పాఠశాల చైర్మనX శంకర్, హెచX ఎం నిర్మల, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రుబెల్లా టీకాలతో వ్యాధులు నివారణ

పెంట్లవెల్లి: రుబెల్లా టీకాలతో తట్టు, మాసూచి వ్యాధులను నివారించవచ్చని వ్యాక్సినX ను పిల్లలకు వేయించాలని ఇప్పించాలని ఉపాధ్యాయులు సీతారాములు అన్నారు. శనివారం మండల పరిధిలోని గోపాళ్లపూరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రూబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో నూర్జాహానX , సుమిత్ర, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



పెద్దకొత్తపల్లిలో క్రీడా పోటీలను ప్రారంభం చేస్తున్న ఎంపీపీ

పెద్దకొత్తపల్లి: ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ వెంకటేశ్వరావు, జడ్పీటీసీ సభ్యుడు సింగారం వెంకటయ్యలు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్కూల్ గేమ్ ఫెడరేషనX క్రీడ పోటీలకు వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలను తగిన ప్రోత్సాహం ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసులు, హెచX ఎం బ్రహ్మాచారి, పీఈటీ లక్ష్మణ్, రాజు, నరేందర్, కురుమయ్య పాల్గొన్నారు.

సామూహిక సెలవు ఇవ్వండి

- **ఎంఈఓకు విన్నవించిన ఉపాధ్యాయులు**

పెద్దకొత్తపల్లి: సెప్టెంబర్ ఒకటో తేదీ ఉపాధ్యాయులకు సామూహిక సెలవు ప్రకటించాలని టీఎస్సీపీఎస్ఈఏ నాయకులు శనివారం మండల ఎంఈవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సామాజిక భద్రతకు విఘాతం కల్గించే సీపీఎస్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధానంతో చాలామంది రిటైర్ట్, మరణించారు ఉన్నా పింఛనX అందక కుటుంబాలు వీధినపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛనX ఉద్యోగి హక్కు అని సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు ప్రభాకర్, చంద్రశేఖర్, నారాయణ, గౌస్ భాష, మహేందర్, దేవయ్య, సుధీర్, మద్దిలేటి, సాయి ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కొలువుదీరిన గణనాథుడు

- **ఘనంగా వినాయకుడి ఉత్సవాలు**
- **ప్రత్యేకంగా అలంకరించిన భక్తులు**
- **పెద్దకొత్తపల్లిలో వినాయకుని వద్ద అన్నదానం**

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసీన వినాయకుని దగ్గర శనివారం కనX రెడ్డి మాధవరెడ్డి కుటుంబ సభ్యులు అన్నాదానుం చేశారు. మండలంలోని పెద్దకొత్తపల్లి, దేవలతిర్మాలపూర్, కల్వకొల్, వెన్నచెర్ల, చంద్రకల్ తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీను, సాయి, ఖాజ, అరవింద్ రెడ్డి, శంకర్, నవీనX తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో వినాయకునికి పూజలు చేస్తున్న భక్తులు

వాడవాడల్లో..

కోడేరు: మండల కేంద్రంతో పాటు జనుంపల్లి, తీగలపల్లి, బావాయిపల్లి తదితర గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళల్లో భక్తులు గణేష్కు ప్రత్యేక చేశారు. విగ్రహాల వద్ద నిఘా విభాగం ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ షేక్ తెలిపారు. గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహానికి ప్రత్యేక పూజ చేశారు. కార్యక్రమంలో రమేష్, మహేష్, భాస్కర్, ఇమ్రానX , వెంకటేష్, సాల్మనX , గని తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ చౌరస్తాలో భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

పెంట్లవెల్లిలో..

మండల కేంద్రంతో పాటు మంచాలకట్ట, మల్లేశ్వరం, జటప్రోల్, గోపాళపూరం, కోండూరు గ్రామాల్లో వినాయకుడిని ప్రత్యేకంగా అలంకరించారు.

కొల్లాపూర్ రూరల్లో..

మండలంలోని కుడికిళ్ల, నార్లాపూర్, సోమశిల, సింగోటం తదితర గ్రామాలల్లో వినాయక చవితి వేడుకలు భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.

వేడుకలను ఐకమత్యంగా జరుపుకోండి

- **తెలంగాణ ఇంధన వనరుల ఉత్పాదక సంస్థ ఎండీ ఏలేని సుధాకర్ రావు**

పెద్దకొత్తపల్లి: గ్రామాల్లోని ప్రజలు, యువకులు వినాయక చవితి వేడుకలను ఐకమత్యంగా జరుపుకోవాలని తెలంగాణ ఇంధన వనరుల ఉత్పాదక సంస్థ ఎండీ ఏలేని సుధాకర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకోల్ గ్రామంలో వీర శివాజీ యువసేన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వేడుకలో ఆయన పాల్గొని పూజలు చేశారు. మహిళలను ప్రతిఒక్కరూ గౌవరవించడం అలవర్చుకోవాలన్నారు. యువకులు, యువజన సంఘాల కార్యకర్తలు చురుగ్గా సేవా కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గువ్వల రాములు, సర్పంచX పేబ్బేటి విజేయుడు, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మినారాయణ, ఉప సర్పంచX వెంకటస్వామి, వీర శివాజి యువసేన సభ్యులు మదనX మోహనX గౌడ్, ప్రదీప్ కుమార్ శెట్టి పాల్గొన్నారు.



కల్వకోల్లో వినాయకునికి పూజలు చేస్తున్న సుధాకర్ రావు

కార్మిక చట్టాల సవరణ సరికాదు

- **ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకుడు అరుణ్ కుమార్**

కొల్లాపూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకుడు అరుణ్కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని మాధవస్వామి ఆలయంలో నియోజకవర్గస్థాయి రైస్ మిల్ వర్కర్ల సమావేశం జరిగింది. ఆ సంఘం అధ్యక్షుడు బషీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అరుణ్ కుమార్ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 44 కార్మిక చట్టాలను సవరిస్తూ నాల్గు కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను హరించేందుకు కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. ధనవంతులకు అనుకులంగా చట్టాలను మార్చి కోట్లాది రూపాయలు దోచి పెడుతుందని ఆరోపించారు. కార్మికులకు చట్టబద్ధంగా వేతాలు ఇవ్వాలని పీఎఫ్, బోనస్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, మైనోద్దీనX ఉన్నారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అభిలాష్ రావు

కొల్లాపూర్: బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామానికి చెందిన సూర్యనేని అభిలాష్ రావును ఎన్నుకున్నట్లు బీజేపీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ వేముల నరేందర్రావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరతX గౌడ్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అభిలాష్రావు నియామకంపై స్థానిక నాయకులు ప్రదీప్, రామేష్ రాథోడ్, మహేష్, బీజేపీ నాయకులు శేఖర్ గౌడ్, సందు రమేష్, జాం పెద్దయ్య, శివుడు హర్షం వ్యక్తం చేశారు.

నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

పెంట్లవెల్లి: శ్రీశైలం ప్రాజెక్టులో ముంపునకు గురైన నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని 98 జీవో నిర్వాసితుల సంఘం నాయకుడు గాజుల ఖాజా మైనోద్దీనX అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వివిధ పార్టీల నాయకులతో కలసి ముంపు బాధితుల అన్యాయంపై కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ 98 జీవో నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తాం అని అప్పటి ప్రభుత్వం చెప్పిందన్నారు. ప్రాజెక్టులో ముంపునకు గురై సారవంతమైన భూములు, ఇళ్లను కోల్పోయి తిండి లేక రోడ్డున పడ్డారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు డీష్ శేఖర్, యూతX కాంగ్రేస్ మండల అధ్యక్షుడు రఫీయోద్దినX , నిర్వాసితులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్పై చేయిచేసుకున్న వ్యక్తిపై కేసు

కోడేరు: కొల్లాపూర్ ఆర్టీసీ డ్రైవర్పై చేయి చేసుకున్న కోడేరుకు చెందిన ప్రైవేట్ వాహన డ్రైవర్ వడ్డె వెంకటేశX పై చేయి చేసుకోవడంపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ జనార్దనX రెడ్డి తెలిపారు. గతంలో బాధితుడు కోడేరు పోలీస్ స్టేషనX లో ఫిర్యాదు చేసినట్లు ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

కోరిన కోరికలు తీర్చే పరమేశ్వరుడు

- బండమీదిపల్లిలో వెలిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి
- శివరాత్రికి లింగోద్భవ కార్యక్రమం
- ప్రతి శనివారం ప్రత్యేక పూజలు, అమావాస్యకు అన్నదానం


ఆలయంలోని శివలింగం

బండమీదిపల్లి, (వీరన్నపేట): పట్టణంలో బండమీదిపల్లిలో ప్రజల కోరికలను తీరుస్తూ నిత్య పూజలు అందుకుంటున్నారు రామలింగేశ్వరస్వామి. శివాలయాన్ని కాకతీయులు, వనపర్తి సంస్థానాధిశులు కాలంలో నిర్మించారు. పట్టణంలో మొట్టమొదటగా పాలమూరుకు పశ్చిమాన పెద్దశివాలయం,దక్షిణాన రామలింగేశ్వరస్వామి, లింగేశ్వర ఆలయాలను ఒకేసారి నిర్మించారు. బండమీదిపల్లి ఈశాన్యం వైపు ఎత్తైన ప్రదేశంలో నిర్మితమైన దేవాలయం పూర్వం ప్రకారం లేదు. శిథిలావస్థకు వస్తున్న దేవాలయాన్ని పునఃనిర్మించారు. 2004లో దేవాలయానికి ఈశాన్యంలో నవగ్రహాల విగ్రహాలు, 2011లో ఆంజనేయస్వామి దేవాలయం, విగ్రహం, ధ్వజస్తంభం, నాగుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇటీవల దాత డాక్టర్ నర్సిములుగౌడ్ సహకారంతో దేవస్థాన ముఖద్వారాన్ని నిర్మించారు.

● శివలింగంపై సూర్యుడి కిరణాలు

రామలింగేశ్వరస్వామి దేవాలయంలో కొలువుదీరిన శివలింగంపై సూర్యుడి ఉత్తరాయణం నుంచి దక్షిణాయనం వైపు వెళ్లేటప్పుడు సూర్యుడి కిరణాలు నేరుగా శివుడిపై పడతాయి. ఈ సమయంలో భక్తులు స్వామి వారికి పాలు, పండ్లు, ఇతర అభిషేకాలు అధికసంఖ్యలో చేస్తారు.

● రామలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు కర్నాటక నుంచి భక్తులు వస్తుంటారు. ఇక్కడ స్వామివారిని దర్శించుకుని శ్రీశైలం వెళ్తారు. అలాగే హైదరాబాద్, చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా భక్తులు వస్తుంటారు. పాలమూరు యూనివర్సిటీ విద్యార్థులు, పట్టణవాసులు అధికసంఖ్యలో పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతినెల అమావాస్యకు రోజున కోరికలు తీరిన భక్తులు అన్నదాన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.

● రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఏడాది పొడువున పూజలు అందుకుంటుంది. శివరాత్రికి లింగోద్భవ కార్యక్రమాలు, దీపారాధన, అభిషేకాలు, మహారుద్రాభిషేకాలు, కార్తీకమాసంలో విఘ్నేశ్వరుడి పూజలు, శ్రావణ మాసంలో అభిషేకాలు, నవరాత్రి ఉత్సవాలు, దీపార్చనలు, అభిషేకాలు, ప్రతి శనివారం లింగ అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేస్తారు. వీటితో పాటు శివరాత్రికి శివస్వాములు 100కు పైగా మాలలు వేసి నిత్యపూజలు చేస్తూ 41 రోజులు దీక్షకు పూనుతారు.


పరమేశ్వర స్వామి ముఖద్వారం



శివాలయం

ఇంకా అభివృద్ధికి కృషి చేయాలి

రామలింగేశ్వరస్వామి దేవాలయానికి ఇప్పటి వరకు రోడ్డు లేదు. విశ్రాంతిగదులు, గర్భగుడి నిర్మించాలి. అదేవిధంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించి అభివృద్ధి చేయాలి. ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నారు. కానీ నిధులు ఇవ్వడం లేదు. ప్రభుత్వం అయినా చొరవ తీసుకొని నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధి కృషి చేయాలి

- ఆలయ కమిటి సభ్యులు,

● నిత్యం పూజలు



మా నాన్న చంద్రశేఖర్‌స్వామి 25 ఏళ్లు పూజలు చేశారు. నేను పదేళ్ళుగా స్వావివారి సన్నిధిలో పూజలు చేస్తున్నా. రామలింగేశ్వరస్వామివారికి నిత్యం పూజలు జరుగుతూనే ఉంటాయి. పుట్టిన రోజులు, పెళ్ళి రోజులు, పండుగలు, సోమవారం, శనివారం ప్రతి రోజు పూజలు జరుగుతాయి. మా పూర్వీకులు మొట్టమొదటిసారిగా దీపారాధన మొదలుపెట్టారు. అప్పటి నుంచి ఈ ఆచారాన్ని కొనసాగిస్తున్నాం.

- జంగం మల్లేష్ , పూజారి

సినిమా సమాచారం

మహబూబ్‌నగర్

తిరుమల	జయ జానకీ నాయక
బాలాజీ	అర్జుX రెడ్డి
వెంకటాద్రి	ఫిదా
వెంకటేశ్వర గోల్డ్	నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	ఆనందోబ్రహ్మ
మహేశ్వరి	లై
శ్రీకృష్ణ	జెంటిల్‌మెX

కూరగాయల ధరలు



టమాట	40	క్యాప్సికమ్	48
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	30	దోస	20
పచ్చిమిర్చి	32	బిర్నీస్	40
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	24	ఆలుగడ్డ	16
క్యాబేజి	24	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	30

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	02

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుత్X అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆప్‌రేషన్ డీఈ	
మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్‌ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్‌ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhrajyothy

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

రేపు కలెక్టరేట్ ముందు ధర్నా

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి కిష్టయ్య

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: కస్తూర్బా బాలికల విద్యాలయంలో పని చేస్తున్న స్పెషల్ ఆఫీసర్, టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 28న టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర కోశాధికారి ఎX .కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ టీచర్లతో సమానంగా కేజీబీవీలలో పని చేసే ఎస్‌ఓలకు, టీచర్లకు ప్రసూతి సెలవు, ఇతర సౌకర్యాలు కల్పించాలని, పదవ పీఆర్‌సీ అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ధర్నాకు కేజీబీవీ, ఎస్‌ఓలు, టీచర్లు, ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నాయీ బ్రాహ్మణుల సమావేశం

మహబూబ్‌నగర్ టౌన్: శ్రీనివాసకాలనీలోని ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం ఉదయం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లెపల్లి నారాయణ అధ్యక్షతన సమా వేశాన్ని నిర్వహించనున్నారు.సమావేశంలో ప్రభుత్వం జారీ చేసిన జీఓపై చర్చించనున్నారు.నాయీబ్రాహ్మణులు తప్పక హాజరు కావాలని కోరారు.

వీరశైవ లింగాయతX విద్యార్థులకు పురస్కారాలు

మహబూబ్‌నగర్ టౌన్: వీరశైవ లింగాయతX విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు సంఘం ఎంప్లాయిస్ అసోసియేషX మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్లు ప్రధాన కార్యదర్శి నిరంజX శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, నీట్, ఎంసెట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు సెప్టెంబర్ 2లోగా సంఘం కార్యాలయంలో వివరాలు అందజేయాలని కోరారు.

5న రెడ్‌క్రాస్ సర్వసభ్య సమావేశం

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశాన్ని సెప్టెంబర్ 5న నిర్వహించనున్నట్లు చైర్మX మద్ది అనంతరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 1న సమావేశం నిర్వహించాల్సి ఉండగా, అనివార్య కారణాల వలన వచ్చేనెల 5న ఉదయం 11గంటలకు కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తు న్నామన్నారు. సభ్యులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

బతుకమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా ఉండాలి

- తెల్ల రేషనX కార్డుదారులే అర్హులు
- సెప్టెంబర్ 18 ,19న పంపిణీ చేయాలి
- వీసీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్

కలెక్టరేట్/మహబూబ్‌నగర్: బతుకమ్మ చీర పంపిణీ పారదర్శకంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెXస్‌లో బతుకమ్మ పండుగ, పంపిణీ చేయనున్న చీరలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్లందరు ఎన్నికల్లో ఏ మాదిరి విధుల నిర్వహిస్తారో అలాగే పని చేసి అర్హులందరికీ చీరలను పంపిణీ చేయాలని సూచించారు. సెప్టెంబర్ 15లోగా జిల్లాలకు కేటాయించిన చీరలను స్టాక్‌పాయింట్లలో నిల్వ చేసుకోవాలని, 18,19తేదీల్లో పంపిణీ చేయాలన్నారు. తెల్లరేషX కార్డు ఉండి 18ఏళ్లు నిండిన ప్రతిమహిళా అర్హులేనన్నారు. మున్సిపల్ ఏరియాల్లో మున్సిపల్ కమిషనర్లు, గ్రామస్థాయిలో రెవెన్యూశాఖ భాగస్వాములు కావాలని తెలిపారు.


వీసీలో పాల్గొన్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

● కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మాట్లాడుతూ జడ్చర్లలో కాటX మిల్ గోదాం, నారాయణపేట, దేవరకద్రలో నాబార్డు గోదాలను స్టాక్ పాయింట్లుగా గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలో 4.61లక్షల మంది మహిళలు అర్హులుగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో తండాలు ఎక్కువగా ఉన్నందు వల్ల ప్రత్యేక ప్రణాళికను చేసుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీఓ పీడీ జగదీశ్వర్‌రెడ్డి, డీఎస్‌ఓ శారదప్రియదర్శిని, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

‘హరితహారాన్ని వేగవంతం చేయండి’

మహబూబ్‌నగర్‌టౌన్: జిల్లాలో బాగా వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ రొనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లాపరిషతX సమావేశ మందిరంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలకు ఎందుకు మస్టర్ చేయడం లేదు? ఎందుకు జియోట్యాగింగ్ చేయడం లేదని ప్రశ్నించారు. లక్ష్యం పూర్తికావాలంటే రైతుల పొలాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటాలని, నర్సరీలలో యూకలిప్టస్ , ఇళ్లల్లో నాటే మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. అడ్డాకుల మండలంలో 100 ఎకరాల్లో మొక్కలు నాటారని, మండలాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఎఫ్‌ఓ గంగారెడ్డి, డీఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషX ఈడీ విజయ్‌కుమార్, ఎంపీడీఓ, ఏపీఓలు పాల్గొన్నారు.

ఒకటిన విద్రోహదినంగా పాటిస్తూ నిరసన

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానం రద్దు చేసే వరకు టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని టీటీఏ జిల్లా అధ్యక్షుడు ఎస్. అంతి రాంనాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2004లో అప్పటి కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. సెప్టెంబర్ 1న చేపట్టే సామూహిక సెలవుకు జీటీఏ సంపూర్ణ మద్దతు తెలిపి నిరసన పాల్గొం టుందని వెల్లడించారు.వెంటనే సీపీఎస్ విధానం రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలుచేయాలని డిమాండ్ చేశారు.



కాంగ్రెస్ పార్టీలోకి కార్యకర్తలను ఆహ్వానిస్తున్న ఒబేదుల్లాకొత్వాల్

2019లో కాంగ్రెస్‌దే అధికారం

● డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా

మహబూబ్‌నగర్ : ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, 2019లో కాంగ్రెస్‌దే అధికారమని డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పలువురు పార్టీలో చేరగా వారికి కొత్వాల్ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలతో ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. మతాల మధ్య చిచ్చుపెడుతూ విడదీస్తున్నారని విమర్శించారు. జరగని అభివృద్ధికి జరిగినట్లు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ఏర్పడితే ఏదో సాధిస్తామని ప్రగల్భాలు పలికిన నాయకులు ప్రస్తుతం ఆదిశగా ప్రయత్నాలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల ప్రకాష్, రంగారావు, కట్ట రవికిషన్ రెడ్డి, లక్ష్మియాదవ్, అనంత్ రెడ్డి, షబ్బీర్ అహ్మద్, సీజే బెనహర్, సుభాష్‌ఖత్రి, ముజీబ్, సలీం పాల్గొన్నారు.

'ప్రిన్సిపాల్‌ను యథావిధిగా కొనసాగించాలి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లాకేంద్రంలోని న్యూటౌన్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్‌ను యథావిధిగా కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం మైనార్టీ రెసిడెన్షియల్ ముందు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలుమారు మాట్లాడుతూ ఏడాదిన్నర నుంచి విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ అబ్దుల్‌ఖాదర్‌ను కావాలనే కొందరు ఒత్తిడి తెచ్చి విధుల నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం (ఈనెల 18) 7వ తరగతి చదువుతున్న ముక్తదీర్‌ఖద్రీ అనే విద్యార్థి కింద పడి చెయ్యి విరిగిన విద్యార్థి తల్లిదండ్రులకు చెప్పలేదని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ అబ్దుల్‌ఖాదర్ పిల్లలను ఏమి జరిగిన వెంటనే తమకు సమాచారం ఇచ్చేవారన్నారు. విధుల్లో ఉన్న ఇన్ చార్జి ప్రిన్సిపల్, వార్డెన్ వారిని లోపలికి రానివ్వకుండా గేటు వేయడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

● విషయం తెలుసుకున్న మైనార్టీ వెల్ఫేర్ కార్యాలయం సూపరింటెండెంట్ బక్క శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థిల తల్లిదండ్రులకు సర్ది చెప్పారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కాని ఇక్కడ ఆందోళన చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అందరికి న్యాయం చేస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ సెలవుపై వెళ్లారన్నారు.

28న జానపద జాత

రాజేంద్రనగర్: ఈనెల 28న పట్టణంలోని టౌన్ హాల్లో జానపద జాతర 2017ను నిర్వహించనున్నట్లు జిల్లా పౌర సంబంధాలు, సాంస్కృతిక, పర్యటకశాఖ అధికారి పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటలకు జిల్లా పరిషత్ మైదానం నుంచి కళాకారుల ర్యాలీ ఉంటుందని, 6 నుంచి 10 వరకు కుర్వడోలు, కోలాటం, అడుగుల భజన, లంబాడి, డప్పు డ్యాన్స్, బోనాలు, యక్షగానం, జమిడికే వంటి జానపద కళారూపాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎంవీఎస్‌లో మహిళా సమానత్వ దినోత్సవం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ పీజీ డిగ్రీ కళాశాలలో మహిళా సమానత్వ దినోత్సవంలో శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్‌డబ్ల్యూ సత్యవాణి, ఉదయమిత్ర, కన్వీనర్ కె. మంజుల, శివలీల, రేణుకదేవి, ఎం. సుభాషిణి, వైష్ణవి, రేవతినాయుడు, వెంకట్‌రెడ్డి, హరినాథ్, మంజులత పాల్గొన్నారు.

15, 16న స్థాయి సంఘం సమావేశాలు

మహబూబ్‌నగర్ టౌన్: సెప్టెంబర్ 15, 16తేదీల్లో జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈఓ కొమరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15న ఉదయం 2, 3, మధ్యాహ్నం 4, 5 స్థాయి సంఘం సమావేశాలు, 16న ఉదయం 6, 7, మధ్యాహ్నం 2గంటలకు 1వ స్థాయి సంఘం సమావేశాలు జరుగుతాయన్నారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలన్నారు.

వాడవాడల్లో గణేష్ ఉత్సవాలు

● గణపయ్యలకు పూజ చేసిన ఇన్ చార్జి ఎస్పీ, ఎమ్మెల్యే, పురచైర్‌పర్సన్ , ప్రజాప్రతినిధులు

మహబూబ్‌నగర్ టౌన్: వినాయక చవితి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో బొజ్జగణపయ్యలు కొలువుదీరారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఒక మోస్తారు వర్షం పడడంతో విగ్రహాలను ప్రతిష్ఠించేదుకు భక్తులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు ప్రతిష్ఠించారు. మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తి గీతాలు మారుమ్రోగాయి. ఈ ఏడు మట్టి విగ్రహాలను అధికంగా ప్రతిష్ఠించారు. స్థానిక బాలభవన్ , జేపీఎన్‌సీ కళాశాల విద్యార్థులు మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు.

● పలుచోట్ల ఎమ్మెల్యే పూజలు

స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పలుచోట్ల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతపాలమూరు, భగీరథకాలనీ, వాసవి కళ్యాకాపరమేశ్వరి ఆలయం, మేదరి, హమాలీ సంఘాలు ఏర్పాటుచేసిన మండపాల వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. వర్షాలు మంచిగా కురువాలని కరువును పారద్రోలేలా చల్లగా చూడాలని ప్రార్థించారు. నాయకులు మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ, రాజేశ్వర్‌గౌడ్, రాజేశ్వర్, కెరాములు, కోరమోని వెంకటయ్య, రాజు, మా ల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● బాల గంగాధర్ తిలక్ విగ్రహానికి పూజలు

వినాయక చవితి ఉత్సవాలను ప్రారంభించిన బాలగంగాధర్ తిలక్ విగ్రహానికి గణేష్ ఉత్సవ సమితి నాయకులు శుక్రవారం పూజలు నిర్వహించారు. అనంతరం వీహెచ్ పీ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహానికి సంఘం గౌరవాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి పూజ నిర్వహించారు. నాయకులు మద్ది యాదిరెడ్డి, మోహన్ యాదవ్, సంగ విశ్వనాథ్, పటోళ్ల లక్ష్మారెడ్డి, మహేష్, అంజయ్య, లక్ష్మన్న, బాలయ్య, శంకర్, సురేష్, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

● రిజిస్ట్రేషన్ చేసుకున్న సంఘాలు 280 పైగా..

పట్టణంలో 280కిపైగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోని వారు కూడా దాదాపు 300ల సంఘాలు వరకు ఉంటారన్నారు.

● రాంనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడికి వార్డు కౌన్సిలర్ బురుజు కల్పన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, నాయకులు బురుజు సుధాకర్‌రెడ్డి, లక్ష్మణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక పాల్‌సాబ్‌గుట్టలో చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వినాయకున్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో శ్రీ త్యాగరాజ స్వామి కళా సమితి అధ్యక్షుడు అశ్విని చంద్రశేఖర్ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు గోపాల్, నిరంజన్ , తారమ్మ, శ్యాంసుందర్, చెన్నయ్య, వెంకటేష్, నిరంజన్ గౌడ్ పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ..

మహబూబ్‌నగర్ న్యూటౌన్: తెలంగాణ నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణం లోని మోనప్పగుట్టలోని సంఘం కార్యాలయంలో శుక్ర



పీయూలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేస్తున్న వీసీ రాజారత్నం, అధికారులు

వారం గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కార్యాలయంలో గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు పసుపుల కొండయ్య , ప్రధాన కార్యదర్శి పల్లెర్ల విజయ్‌కుమార్, బుచ్చిబాబు, , రాములు , ధన్ రాజ్ , దర్శయ్య, శ్రీను, సుధాకర్, ఈశ్వర్, సుధాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణపయ్యలు

పాలమూరు యూనివర్సిటీ: వీధివీధిన బొజ్జగణపయ్యను శుక్రవారం ప్రతిష్ఠించారు. ఇటు పట్టణంలో అటు గ్రామాల్లోనూ పండుగ వాతావరణం నెలకొంది.

● పాలమూరు యూనివర్సిటీలో ఏబీవీపీ ఆధ్వర్యంలో 8 ఫీట్ల వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహానికి వీసీ రాజారత్నం, రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులకు సూచించారు. పూజా కార్యక్రమాలలో పీయూ ప్రత్యేక అధికారి మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనాధాచారి, అధ్యాపకులు మనోజ తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని బండమీదిపల్లిలో శ్రీ వీరాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నాలుగు ఫీట్ల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహానికి పలువురు ప్రత్యేక పూజలు చేశారు.

జేపీఎన్ సీ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: పర్యావరణాన్ని పరిరక్షించాలని జేపీఎన్ సీ ఆధ్వర్యంలో శుక్రవారం పద్మావతికాలనీలో సుమారు 2వేల మట్టివినాయకులను భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేపీఎన్ సీ కార్యదర్శి వెంకటరామారావు, సీనియర్ న్యాయవాది మనోహర్‌రెడ్డి, జేపీఎన్ సీ అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలాపూర్ నమూనాలో పాతపాలమూరు గణనాథుడు

● 20 ఏళ్లుగా దూల్‌పేటలో తయారీ

రాజేంద్రనగర్: గణేష్ పడగ అనగానే ఖైరతాబాద్, బాలాపూర్ వినాయక విగ్రహాలు గుర్తుకువస్తాయి.. బాలాపూర్ వినాయక విగ్రహానికి కూడా అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. ఖైరతాబాద్ వినాయకుడు అత్యంత ఎత్తులో ఉంటే, బాలాపూర్ వద్ద లడ్డూను వేలంలో దక్కించుకునేందుకు పోటీపడుతుంటారు. అయితే పాతపాలమూరులో శివరామాంజనేయభక్త సమాజం ఏర్పాటుచేసే వినాయకవిగ్రహానికి కూడా ప్రత్యేకత ఉంటుంది. పాలమూరులో కొన్నేళ్ళుగా ఇక్కడ భారీ గణనాథుడిని ఏర్పాటుచేస్తున్నారు. ఇక్కడి విగ్రహం బాలాపూర్ వినాయకుడిని పోలి ఉంటుంది. దూల్‌పేటలో కళాకారుడు లక్ష్మీనారాయణ ఈ రెండు విగ్రహాలను తయారుచేస్తారు. అందుకే ఈ రెండు విగ్రహాల నమూనాలు దాదాపుగా ఒకేరకంగా ఉంటాయి. పాతపాతమూరు నుంచే మహబూబ్‌నగర్ ప్రారంభమవగా, పాతబస్తీనుంచే హైదరాబాద్ ప్రారంభమైంది. పాతపాలమూరులో ఉన్న బొడ్రాయిపై ఏర్పాటుచేసిన మండపంలో గణపయ్య కొలువుదీరగా, బాలాపూర్ వినాయకుడు కూడా బొడ్రాయిపైనే కొలువుదీరతాడని నిర్వాహకులు చెబుతున్నారు.



వినాయకుడికి పూజ చేస్తున్న ఎస్పీ సిబ్బంది



హౌసింగ్‌బోర్డులో చిన్నారులు ఏర్పాటు చేసిన గణపయ్య



రాంనగర్‌లో ఏర్పాటు చేసిన మండపం వద్ద కౌన్సిలర్, నాయకులు తదితరులు



గణపయ్యకు పూజ చేసిన ఎమ్మెల్యే, చైర్‌పర్సన్



మహిళకు దుస్తులను పంపిణీ చేస్తున్న ఎస్సై కాశీ



వినాయకుడికి పూజ చేస్తున్న వీహెచ్ పీ నాయకులు

రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wrist-watch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్

జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.



పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in

నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



- జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
- ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి


i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood, hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE


ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

కరెంట్ అఫైర్స్


రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్ లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్ తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్ లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్ చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్ లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్ లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, ఖుష్బీర్ కౌర్ - అథ్లెటిక్స్, ఆరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజరా - క్రికెట్, హర్మన్ ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్ సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్స్‌లెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు


మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా



వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: • నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. • మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. • పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. • ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. • మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. • వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. • శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. • వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్ గా కనిపిస్తాయి.

వినియోగం: • ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లై ఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. • కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. • గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు • నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. • వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. • రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు • భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. • ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. • భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. • అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

• పోర్టులాండ్ సిమెంట్ • ఫ్లైయాష్ • రంపపు పొట్టు • ఇసక • సిలికా పొడి • రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీ ప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8 (5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR (4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625 (5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683 (5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520 (5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200 (4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11-15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^5}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x = ₹\ 1683$

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) $= \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

